17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 4 మే 2024 పేజీలు 10

## బిజెపి గెలుపు ఖాయమైంది

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్:

సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మరొకసారి భాజపా జెండా ఎగరాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అనంతరం బిజెపి నగర కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 5 వ తేది నుండి ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు, బూత్ కో - ఆర్డినేటర్లు, ప్రతి ఒక్కరు ప్రతి ఇంటికి వెళ్ళాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలని కిషన్ రెడ్డి కోరారు. ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచందర్రెడ్డి మాట్లాడుతూ సికింద్రాబాద్ ప్రగతి కోసం కిషన్ రెడ్డి కేంద్రం నుండి తీసుకువచ్చిన నిధులను ప్రజలకు వివరించాలని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ ఈ నెల 10 వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ హైదరాబాద్ కు వస్తున్నారని, నరేంద్రమోదీ పర్యటనను విజయవంతం చెయ్యాలని గౌతమ్ రావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి నేతలు అమర్ నాథ్, చంద్రశేఖర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో వసూలు చేస్తున్నదంతా మోడీ టాక్స్

- కార్పొరేట్లకు మేలు చేకూర్చడం.. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా తిరిగి రాబట్టుకోవడమే మోడీ టాక్స్
- మళ్లీ మోడీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయడం, రిజర్వేషన్లు ఎత్తివేయడం ఖాయం
- మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :దేశంలో ప్రస్తుతం మోడీ టాక్స్ నడుస్తుందని.. దేశ ప్రజల నుంచి వసూలు చేసిన టాక్స్ ను 21 మంది పారిశ్రామిక వ్యక్తులకు దారా దత్తం చేస్తున్నాడని.. ఎలక్ట్రోరల్ బాండ్ల ద్వారా కార్పొరేట్ల నుంచి ఆ టాక్స్ తీసుకుంటున్నారని టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ గారు పేర్కొన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో మధుయాష్కి గౌడ్ తో మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని శుక్రవారం బషీర్బాగ్ లోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ. . దేశంలో రిజర్వేషన్లు ఎత్తివేసినందుకు, రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర లో భాగంగానే తమకు 400 సీట్లు ఇవ్వాలంటూ మోడీ ప్రజలను కోరుతున్నాడని విమర్శించారు. సంపన్నులు, బడా కార్పోరేట్లకే తప్ప పేద ప్రజలకు మోడీ ఏం చేశాడో చెప్పలేని స్థితిలో ఉన్నాడని ఆరోపించారు.

మోడీ హాయంలో ఆదాని, అంబానీల ఆస్తులు ఏ విధంగా పెరిగాయో అందరికీ తెలుసు అన్నారు. దేశంలో అత్యంత ధనిక పార్టీగా బిజెపి ఎదిగిందంటే .. కార్పొరేట్ సంస్థలను బెదిరించడం లేదా లబ్ధి చేకూర్చి ఎలక్ట్రోలర్ బాండ్ల ద్వారా బిజెపి వసూలు చేసిందని ఆరోపించారు. మిగతా 2లో

## దళిత ఆడబిడ్డపై పగబట్టిన కాంగ్రెస్‌కు శాస్తి తప్పదు!!

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత గెలుపు ఖాయం
- దళిత ఆడబిడ్డపై కాంగ్రెస్ కక్ష గట్టింది
- ఓటమి భయంతోనే కాంగ్రెస్ డ్రామాలు
- అందుకే బీఆర్ఎస్ నేతలను బలవంతంగా చేర్చుకుంటున్నారు
- ప్రజలు అన్నీ గమనిస్తున్నారు
- కాంగ్రెస్‌కు తగిన శాస్తి తప్పదని గులాబీ నేతల హెచ్చరిక



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; కంటోన్మెంట్ అభివృద్ధే బీఆర్ఎస్ ఎజెండా అని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గ ఎన్నికల ప్రచార సరళిపై బీఆర్ఎస్ నేతలు మీడియా సమావేశం నిర్వహిం చారు. కాంగ్రెస్ కు ఎజెండా లేదని, కండువాలు మార్చడమే ఆ పార్టీ ఎజెండా అని రావుల శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ కు లీడర్లు, క్యాడర్ లేదని.. అందుకే బీఆర్ఎస్ నేతల ఇళ్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారని ధ్వజమెత్తారు. మిగతా 2లో

## వాహనదారులు రాంగ్ రూట్‌లో వెళ్తే తప్పించుకోలేరు

### రాంగ్ రూట్ డ్రైవింగ్‌పై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక దృష్టి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : రాంగ్ రూట్/నో ఎంట్రీ మార్గాల్లో దూసుకుపోతూ ప్రమాదాలకు లోను కావడంతో పాటు వాటికి కారకులుగా మారుతున్న ఉదంతాలు ఎన్నో ఉంటున్నాయి. కాస్తదూరం ముందుకు వెళ్లి యూ టర్న్ తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపుతున్న వాహనచోదకులు...అది వన్ వేగా కనిపిస్తున్నా...రాంగ్ రూట్ అని తెలిసినా దూసుకుపోతున్నారు.వీటిపై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నజర్ పెట్టారు. మిగతా 2లో

## ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ-రిజిస్టర్ల పరిశీలించిన రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃపోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించి,పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులందరు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని మలక్‌పేట్,కార్వాన్, చార్మినార్, చంద్రాయణ్‌గుట్ట,యాకుత్‌పురా,బహదూర్‌పురా అసెంబ్లీ సెగ్మెంట్లలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ రిజిస్ట్రేషన్,ఓటర్స రిజిస్ట్రేషన రిజిస్టర్లను,ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారంనుంచి మే,8వ తేదీవరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులందరు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించేందుకు డ్రా పద్ధతిలో 15 మంది మైక్రో అబ్జర్వర్‌లను ఆయన నియమించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. మహిపాల్‌రెడ్డి,నోడల్ అధికారి రమేష్, ఏ.ఆర్.ఓ.లు ఎం. ప్రేమ్‌కుమార్,జయమ్మ,చంద్రశేఖర్,జయశ్రీ,నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## హెూమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్న దివ్యాంగుడిని అభినందించిన ఆర్.ఓ. అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃపార్లమెంట్ సాధారన ఏన్నికలు 2024 లోక్‌సభ ఏన్నికల్లో తొలిసారి వృద్ధులు,వికలాంగులకోసం కేంద్ర ఏన్నికల సంఘం ఓట్ ఫ్రమ్ హోమ్ అవకాశాన్ని కల్పించిందని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఓట్ ఫ్రమ్ హోమ్‌లో భాగంగా ఏన్నికల సిబ్బంది సదరు ఓటరు ఇంటి వద్దకే వెళ్ళి ఓటు వేయించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.శుక్రవారం ఎన్.భాస్కరచారి తన ఇంటినుంచే ఓట్ ఫ్రమ్ హోమ్‌ద్వారా తన ఓటు హక్కును వినియోగించుకున్నందుకు భాస్కరచారికి జిల్లా కలెక్టరు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందదర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు,40శాతంక ంటే ఏక్కువ వైకల్యం ఉన్న వారికి ఇంటినుంచే ఓటు హక్కును వినియోగించేలా కేంద్ర ఏన్నికల సంఘం తగిన అవకాశం కల్పించిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏన్నికల సిబ్బంది, బి.ఎన్.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.



## గన్‌ఫౌండ్రి డివిజన్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న బి.జె.పి.హైదరాబాద్ ఎం.పి. అభ్యర్థి కె. మాధవి లత



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్న్యూస్ఃబి.జె.పి.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కె. మాధవి లత గన్‌ఫౌండ్రి డివిజన్‌లో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని ఓపెన్ టాప్ జీప్‌లో డివిజన్‌లోని పలు బస్తీల్లో పర్యటించి,పాదయాత్ర నిర్వహించి స్థానిక ఓటర్లనుకల్సి కమలం పువ్వు గుర్తుకే తమ విలువైన ఓటును వేసి,మజ్లీస్ పార్టీని ఓడించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సురేఖ ఓంప్రకాష్ భీష్వ,సీనియర్ నేత ఓం ప్రకాశ్ బీష్వ తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ డివిజన్‌లో పాదయాత్ర చేసిన బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్న్యూస్ఃబి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ గోషామహల్ డివిజన్‌లోని బాల్ మైసమ్మ దేవాలయంనుంచి ఆర్య సమాజ్,ఎల్.ఎం.జి.హైస్కూల్,సీతారాంపేట్,బరియా గల్లీ, మచ్చిపురా బస్తీల్లో పాదయాత్రచేసి,ఏన్నికల ప్రచారం నిర్వహించి, ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి ఏన్నికల్లో కారు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. నగరంలో అభివృద్ధి జరుగాలంటే బి.ఆర్.ఎస్. పార్టీకే ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బి.ఆర్.ఎస్. సీనియర్ నేతలు,కార్యకర్తలు,మహిళా నాయకురాళ్ళు,కాలనీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# దేశంలో వసూలు చేస్తున్నదంతా మోడీ టాక్స్

***మొదటిపేజీ తరువాయి...*** తెలంగాణలోనూ బి ఆర్ ఎస్ పార్టీ అదేవిధంగా అక్రమార్గము చేసిందని, దేశంలోనే మూడో అతిపెద్ద సంపన్న పార్టీగా ఎదిగింది. అభివృఎద్ధి చెప్పుకోలేని స్థితిలో ఉన్న మోడీ.. ప్రజల మధ్య మత విద్వేషాలను పెంచి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నాడని ఆరోపించారు. కరోనా విపత్తు నిర్వహణలో మోడీ ప్రభుత్వం విఫలమైందని.. ఆక్సిజన్ అందగా సరైన వైద్యం లేక లక్షలాదిమంది చనిపోయారని ఆరోపించారు. రావణ సౌకర్యం ఏర్పాటు చేయకపోవడంతో రైల్వే ట్రాక్లపై ప్రమాదాలు గురై చనిపోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టో పై ప్రధాని మోడీ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నాడని.. ఒకే వర్గం వారికి తమ మేనిఫెస్టో మెయిల్ చేస్తుందని ప్రధాని దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని వివరించారు.రూ. 57 లక్షల కోట్ల అప్పు ఉన్న దేశాన్ని .. మోడీ హాయంలో రూ. 180 లక్షల కోట్లకు చేరిందని.. ప్రతి పౌరుడిపై రూ.1.5 లక్షల అప్పు ను వేశాడని విమర్శించారు. 75 లక్షల నల్లదానం తెస్తానని, ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు వేస్తానన్న మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలని మూడు చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయి అన్నారు. తాను ఓబీసీ అని చెప్పుకునే మోడీ.. ఓబీసీలకు ఒక్క మేలు కూడా చేకూర్చలేదని, జనాభాకు అనుగుణంగా కనీసం రిజర్వేషన్లు కూడా పెంచలేదని విమర్శించారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడంతో.. వాటిల్లో అమలవుతున్న రిజర్వేషన్లను బీసీలు ఎస్సీలు ఎస్టీలు కోల్పోవాల్సి వస్తుందని.. పరోక్షంగా పేద వర్గాలకు మోడీ సర్కారు అన్యాయం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలోనూ స్థాపించిన సంస్థలను అమ్మడమే తప్ప.. మోడీ సర్కార్ కొత్తగా ఏర్పాటుచేసిన సంస్థలు ఏమీ లేవన్నారు. కెసిఆర్ పాలనలో తెలంగాణలో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని విమర్శించారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని రూ. 7 లక్షల కోట్ల అప్పులకు తీసుకెళ్లాడని ఆరోపించారు. తన అవినీతి అక్రమాసన దోపిడీతో కెసిఆర్ తెలంగాణను సర్వనాశనం చేశాడని, ఉద్యమ ద్రోహం తీసుకొచ్చి మంత్రి పదవులు ఇచ్చారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక కేసీఆర్ కుటుంబమే బాగుపడిందని.. రాష్ట్రంలో దోచుకుంది చాలక కెసిఆర్ కూతురు కవిత ఢిల్లీ వెళ్లి లిక్కర్ స్కాం లో ఇరుక్కుందని విమర్శించారు. తెలంగాణలో కులాల మధ్య కేసీఆర్ చిచ్చు పెట్టాడని విమర్శించారు. గొర్లు బర్లు ఈత చెట్లు తాటి చెట్ల కోసం తెలంగాణ ఏర్పడలేదని.. అన్ని వర్గాల అభివృఎద్ధి యువతకు ఉద్యోగాల, అందరికీ అవకాశాల కోసం తెలంగాణ తెచ్చుకుందామని ఆయన పేర్కొన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వానికి కూల్చేస్తాం, పడగొడతామంటూ ఒక దిక్కు బిఆర్ఎస్ మరో దిక్కు బిజెపి అవాకులు చవాకులు పేలుతుందని.. అందుకే తాము పార్టీలనుంచి వచ్చే వారిని ఆహ్వానిస్తున్నామని విలేకరుల ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు . బిజెపి బీఆర్ఎస్ తోడేళ్లు నక్కలనే కాదు రాబందులను తినేవారిని ఆరోపించారు. అందుకే తాము ప్రభుత్వ పటిష్టత కోసం ముందు చూపుతో వ్యవహరిస్తున్నామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం అనివార్యమని, 90 శాతం పైగా ఉన్న పేద వర్గాలకు సామాజిక న్యాయం సంకల్పించాలన్న రాహుల్ గాంధీ పోరాటం కొనసాగిస్తున్నారని వివరించారు.

## దళిత ఆడబిడ్డపై పగబట్టిన కాంగ్రెస్‌కు శాస్తి తప్పదు!!

***మొదటిపేజీ తరువాయి...*** చివరకు కాంగ్రెస్ అభ్యర్థి కూడా ఇతర పార్టీల నుంచి దిగుమతి అయ్యారని చురకలంటించారు. బీఆర్ఎస్ నేతలను ప్రలోభాలకు గురిచేస్తూ, వినకుంటే బెదిరిస్తూ బలవంతంగా కాంగ్రెస్ లో చేర్చుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే హస్తం నేతలు ఇలాంటి డ్రామాలాడుతున్నారని తేల్చిచెప్పారు. దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకునేందుకు కాంగ్రెస్ నేతలు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా కంటోన్మెంట్ ప్రజలు అంతా గమనిస్తున్నారని.. కాంగ్రెస్ కు తగిన శాస్తి తప్పదని తేల్చిచెప్పారు. ఆడబిడ్డను గెలిపించుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత గెలువు ఖాయమని, తేలాల్సింది మెజార్టీయేనని రావుల శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

ఏడాదికాలంలో తండ్రిని, చెల్లిని కోల్పోయిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితకు అందరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. నివేదితను ఏకగ్రీవంగా గెలిపించుకోవాల్సింది పోయి బలవంతంగా బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ చేర్చుకుంటోందని ధ్వజమెత్తారు. సొంత ఇల్లు కూడా లేని సాయన్న కుటుంబానికే ప్రజలంతా సంపూర్ణ మద్దతు పలుకుతున్నారని గుర్తుచేశారు. నివేదిత గెలువు.. కంటోన్మెంట్ అభివృఎద్ధికి మలువు అని రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి, మైనంపల్లి లాంటి నేతలు వ్యక్తిగతంగా కక్షగట్టి తనను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచారంలో తనకు లభిస్తున్న అపూర్వ స్పందనను కాంగ్రెస్ నేతలు ఓర్వలేక పోతున్నారని ఆరోపించారు. దళిత ఆడబిడ్డనైన తనపై హస్తం నేతలు ఇంత కక్ష కట్టడం ఎందుకు అని ప్రశ్నించారు. 30 ఏళ్లు ప్రజలకు సేవ చేసిన సాయన్న బిడ్డను ఎందుకు వేధిస్తున్నారని నిలదీశారు. కష్టకాలంలో అండగా నిలవాల్సిన నేతలు.. ఇలా వ్యవహరించడమేంటని నివేదిత వాపోయారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తనను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, లోక్ నాథ్, సీనియర్ నాయకులు టీఎన్ శ్రీనివాస్, ఆకుల హరి, నర్సింహ ముదిరాజ్ తో పాటు పలు వార్డుల బీఆర్ఎస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళా నేతలు, సాయన్న అభిమానులు పాల్గొన్నారు.

# వాహనదారులు రాంగ్ రూట్‌లో వెళ్తే తప్పించుకోలేరు

***మొదటిపేజీ తరువాయి...*** శుక్రవారం జాయింట్ కమీషనర్ అఫ్ పోలీస్ ట్రాఫిక్, సైబరాబాద్ డి. జోయెల్ డేవిస్, ట్రాఫిక్ సిబ్బందితో రాంగ్ రూట్ డ్రైవింగ్ అనే అంశంపై సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ జాయింట్ సీపీ మాట్లాడుతూ.. ఇతరుల ప్రాణాలకు, వ్యక్తిగత భద్రతకు హాని కలిగించే విధంగా నిర్లక్ష్యంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసినందుకు 2024 ఏప్రిల్ నెలలో 239 వాహనదారులపై సెక్షన్ 336 ప్రకారం సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు లు నమోదు చేయడం జరిగిందన్నారు.


ఈ సమావేశంలో ముఖ్యంగా అధికారులందరికీ ఈ కింది సూచనలు చేయడం జరిగింది. 1. రాంగ్ సైడ్ డ్రైవింగ్ ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ఎన్ఫోర్స్మెంట్ చేయాలనీ సూచించారు. 2. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిని గుర్తించేలా సీసీటీవీలో నిఘా ఉంచాలని సూచించారు. 3. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాదాపూర్ మేడ్చల్ ట్రాఫిక్ డిసిపి డివి శ్రీనివాసరావు, ఐపీఎస్, ట్రాఫిక్ ఏడీసీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్ ..చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం విఎన్ రెడ్డి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, సీత రామ్ రెడ్డి,యాదగిరి, పోచయ్య గౌడ్ ,బాల్ రెడ్డి,పభ్రు గౌడ్, శ్రీకాంత్ యాదవ్,క్రాంతి,కె వి, రాజు గౌడ్, ప్రేమ్ గౌడ్,సుజీత్ రెడ్డి,శ్రీనివాస్ గుప్త,సదానంద, ,హీరా లాల్ నాయక్, ముస్తక్ , సాయిచరణ్, సాకేత్ గౌడ్, సర్పరాజు ,వెంకటేష్,సత్యనారాయణ, యాదగిరి గౌడ్,పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన జియాగూడ శ్లోకా హైస్కూల్ విద్యార్థినులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃమురికివాడలకు నిలయంగా నిలిచిన జియాగూడ మహంకాళి వీధి శాంతినగర్ (గజరాజ ఫంక్షన్ హాల్)లోగల ప్రముఖ విద్యా సంస్థ అయిన స్లోకా హైస్కూల్ జియాగూడ బ్రాంచ్‌కి చెందిన పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించి, పాఠశాల పేరు,ప్రతిష్టలను తీసుకువచ్చారు. ఈ పాఠశాలనుంచి పదవ తరగతి పరీక్ష రాసిన కళ్యాణ్‌కార్ శ్రద్ధ (10/10 జి.పి.ఏ.) సాధించగా, మరో ఇద్దరు విద్యార్థినులు ఏ. ప్రగతి (9.8 జి.పి.ఏ.),నిఖిత నిర్వాణ్ (9.8 జి.పి.ఏ.)ను సాధించడమేగాక, ఈ పాఠశాలలో ఏకంగా 99శాతం విద్యార్థిని,విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడం ఎంతో విశేషం. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్,డైరెక్టర్ మల్లేఖేడి నాగేశ్వర్,డైరెక్టర్లు బి. అన్వేష్,రతన్ ప్రకాష్ జైస్వాల్,ఎం. తిరుమల్‌రావులు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన విద్యార్థిని,విద్యార్థులకు పాఠశాల మేనేజ్‌మెంట్, అధ్యాపక బృందలు ఎంతో శ్రద్ధ తీసుకుని,విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించడంవల్లనే తమ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు ఈసారి ఏకంగా 99శాతం మేరకు పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులయ్యారని వారు చెప్పారు. తమ పాఠశాల క్రమశిక్షణ,ఉత్తమ బోధనకు మారు పేరుగా నిలిచినందుకే,ఈసారి పదవ తరగతిలో 99శాతం ఉత్తీర్ణతను సాధించామని వారు చెప్పారు. ఈ సందర్భంగా పరీక్షలో అత్యధిక గ్రేడ్‌ను సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు పాఠశాల మేనేజ్‌మెంట్,అధ్యాపక బృందం ప్రత్యేకంగా శాలువాకప్పి,వారిని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వి. అమితా చరణ్,జి. జయ,కో-ఆర్డినేటర్లు మాలతి,రత్నకుమారి,పాఠశాల టీచర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మొనాకో ఈ ప్రిక్స్‌లో మిచ్ ఎవాన్స్ విజయం




సోమాజిగూడ/మేజర్ న్యూస్:మిచ్ ఎవాన్స్ 2024 మొనాకో ఇ-ప్రిక్స్‌లో విజయం సాధించారు. అతను నాయకత్వం వహించిన నాలుగు మునుపటి మిస్‌ల పరంపరను బద్దలు కొట్టాడు. కానీ ప్రిన్సిపాలిటీలో విజయం సాధించలేకపోయాడు.ఇవాన్స్ జాగ్వార్ టీ సీ ఎస్ రేసింగ్ సహచరుడు నిక్ కాసిడీ అద్భుతమైన వన్-టూ ముగింపును సాధించారు. జట్టు వ్యూహాన్ని సంపూర్ణంగా అమలు చేశారు. ఫార్ములా ఈ చరిత్రలో జట్టు యొక్క రెండవ విజయాన్ని నమోదు చేశారు.చారిత్రాత్మక జీ పీ లేఅవుట్ ఆరవ మొనాకో ఈ-ప్రిక్స్ సమయంలో 197 ఓవర్‌టేక్‌లు అనేక నాటకీయ సంఘటనలను చూసింది.మోంటే కార్లో యొక్క ఈ కార్యక్రమానికి మొనాకో రాజ కుటుంబం బాక్సింగ్ సూపర్ స్టార్ ఆంథోనీ జాషువా హాజరయ్యారు.మోంటే కార్లో, మొనాకో. లో మిచ్ ఎవాన్స్ 2024 మొనాకో ఇ-ప్రిక్స్‌లో విజయం సాధించాడు, అతను ముందున్న నాలుగు మిస్‌ల వరుసను అధిగమించాడు. అతని జాగ్వార్ టీ సీ ఎస్ రేసింగ్ సహచరుడు నిక్ కాసిడీకి నాయకత్వం వహించాడు, ఎవాన్స్ జట్టు యొక్క వ్యూహాన్ని దోషరహితంగా అమలు చేశాడు, బ్రిటిష్ జట్టుకు ఆధిపత్యంగా ఒకటి-రెండు ముగింపును అందించాడు. అటాక్ మోడ్ బూస్ట్‌ల యొక్క వ్యూహాత్మక వినియోగంతో సహా వారి వ్యూహాలు, ఎవాన్స్‌ను అతని మొదటి మొనాకో విజయానికి ఫార్ములా ఈ లో జాగ్వార్ టీ సీ ఎస్ రేసింగ్ యొక్క రెండవ వన్-టూ ముగింపుకు దారితీసింది.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరిన గచ్చిబౌలి నేతాజీ నగర్ నాయకులు

**- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ - భారీ మెజార్టీతో రంజిత్ రెడ్డిని గెలిపించండి**



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ మహిళ నాయకురాలు రామేశ్వరమ్మ,వెంకటేష్ గౌడ్,మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు శ్రీనివాస్ రెడ్డి,రజిత,సంజీవ,నికిత, స్వాతి, దివ్య, సంగీత, మౌనిక,అనూష,లక్ష్మీ,ఈశ్వరమ్మ,సునీత,నరాయనమ్మ,లక్ష్మీ దేవి,శైలజ,మని శర్మ,వెంకట్ బాలు,లడ్డు, సాయి,వంశీ, సందీప్,శివ, తేజ,మహేముదేర్, గణేష్,సైదులు,మహేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ...ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు,ఎంపీ గెలుస్తే మరింత అభివృఎద్ధి చేసుకొనే అవకాశం ఉందని అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృఎద్ధికి నోచుకోలేదని విమర్శించారు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని,ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృఎద్ధి చేస్తామని అన్నారు,అందుకు కార్యకర్తలు సిఫాయిల్లా పనిచేలాని కోరారు.రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించడం ఖాయమని పేర్కొన్నారు,కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉరిటీ వెంకట్రావు,మల్లికార్జున్ యాదవ్, డి.రాజు, నర్సింహ, సంతోష్, మహేష్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



అల్లాపూర్, మేజర్ న్యూస్ :కకూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని తులసి నగర్ లో ఈరోజు బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ గారు స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆధార అభిమానం చూస్తుంటే మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మ రెడ్డి భారీ మెజారిటీతో గెలువు కాయం అని తెలిపారు.

# రంజిత్ రెడ్డిని గెలిపిస్తే శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం

## చందానగర్‌లో రంజిత్ రెడ్డికి మద్దతుగా జగదీశ్వర్ గౌడ్ ఎన్నికల ప్రచారం





చందానగర్,మేజర్ న్యూస్ హస్తం గుర్తుకు ఓటు వేసి,చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డా.రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పిలిపిం చారు. శుక్రవారం చందానగర్ డివిజన్ పరిధిలోని వెంకటాద్రి నగర్ డివిజన్ ఆధ్యక్షులు అలీ, నియోజకవర్గ సీనియర్ నాయకులు సునీత ప్రభాకర్ రెడ్డి,జేరిపేటి రామచందర్ రాజు, మిరియాల రాఘవరావు,ఉరిటీ వెంక ట్రావు, రఘుపతి రెడ్డి,కట్ల శేఖర్ రెడ్డి,మిరియాల ప్రీతం, మూర్తి,నితిన్ గౌడ్,పృఎథ్వి రాజ్ రెడ్డి,గౌస్,శరీఫుద్దీన్,కుమార్ యాదవ్,ప్రవీణ్,నందు యాదవ్,మల్లేష్,మహిళలు తన్విర్ గం,శాంత,సంగీత,కవిత,లలిత రాణి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జగదీశ్వర్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి గడపలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు కోరారు.తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృఎద్ధే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృఎద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు.

## గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

బాలాపూర్ మేజర్ న్యూస్( మే 03):చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో 26వ డివిజన్ 260 ,261, 262 బూత్ స్థాయిలలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

### కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బాబుల్ రెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( మే 03): బడంగ్పేట్ 20వ డివిజన్ కీ చెందిన మాజీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మాజీ సరూర్నగర్ మండల అధ్యక్షుడు భీమిడి చిన్న నరసింహారెడ్డి (బాబుల్ రెడ్డి) శుక్రవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మహేశ్వరం లోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ చిగిరింత కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT: HAYATHNAGAR.**

O.S.NO. 282 OF 2024.

Between:
N.Devi Prasad & others ..Plaintiffs
And
The Tahsildar Abdullapurmet & another ... Defendants
To,
All Concerned ... Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit against you and another, to declare them as the Legal Heirs of the deceased Nampally Nirmala and Consequently to declare them as absolute owners and possessors of the suit schedule property being the legal heirs of deceased Nampally Nirmala. The above suit is posted to 05-06-2024. You are hereby summoned to appear before the Hon'ble Court on 05-06-2024, at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

All that part and parcel of open land bearing Plot No.429, admeasuring an area of 400 Sq.Yards, or 334.43 Sq.Mtrs, in Survey No.814, Situated at KOHEDA Village, erstwhile under Koheda Gram Panchayat, Presently under Turkayamjal Municipality, erstwhile under Hayathnagar Revenue Mandal, Presently under Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, and bounded by:NORTH : 33' Wide Road, SOUTH : Plot No. 430, EAST: Plot No.440, WEST 33' Wide Road,

(BY ORDER OF THE COURT)

Hayathnagar.
Dt: 02-05-2024

M/s. **HEMANTH PRAVEEN KUMAR**
Advocate & Associates, Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad, Counsel for the Plaintiffs.

# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో వెళ్లాలి

## కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యమయ్యే పథకాలనే ప్రవేశపెడుతుంది : బండి రమేష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యమయ్యే పథకాలనే ప్రవేశపెడుతుందని, ప్రజలను మభ్యపెట్టే హామీలు ఇవ్వదని బండి రమేష్ అన్నారు. గురువారం రాత్ర అల్లాపూర్ కెపిహెచ్బి బాలాజీ నగర్ తో పాటు శుక్రవారం బాలానగర్ పార్టీ కార్యాలయంలో బాలనగర్ డివిజన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలకు బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై బూత్ ఏజెంట్స్ నిర్వహించాల్సిన పాత్రపై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాన్ని ప్రభుత్వం చేపడుతున్న అభివృాఎద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాలని తీసుకు వెళ్లి ప్రజలకు వివరించి వారి మనసులను చూరగొనాలన్నారు.బూత్ కమిటీ ఏజెంట్ గా నియమితులైన ప్రతి ఒక్కరు తమ డివిజన్ పరిధిలోని ప్రతి గడప వెళ్లాలని పార్టీ మ్యానిఫెస్టో ను ప్రజలకు అందజేసి కాంగ్రెస్ కే ఓటు వేసేలా చూడాలన్నారు. పూర్తిస్థాయిలో బూత్ కమిటీల నియామకం అనంతరం ఏజెంట్స్ ఆయా డివిజన్ల లో డివిజన్ అధ్యక్షులు స్థానిక నాయకులతో కలిసి సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి ,టిపిసిసి ప్రతినిధులు సత్యం శ్రీరంగం, నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, సంజీ గౌడ్, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, లక్ష్మయ్య, మధు గౌడ్, టైగర్ యాదగిరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### హస్తం గుర్తుకే ఓటేద్దాం.. కాంగ్రెస్ పార్టీ నే గెలిపిద్దాం : జగదీశ్వర్ గౌడ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే అభివృాఎద్ధి మరింత సాధ్యమవుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను పక్కగా అమలు చేస్తారని, హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జగదీశ్వర్ గౌడ్ కోరారు. శుక్రవారం చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తరవున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంశిగుడా పరిధిలోని సాయి చరణ్ కాలనీ, ఇందిరానగర్ కాలనీలలో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి రంజిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ, బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు



దుండిగల్ మేజర్ న్యూస్ : స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీకి చెందిన మహిళలు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా తాగు నీటి సమస్యతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తక్షణమే నీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. నీటి సరఫరాలో అంతరాయం లేకుండా, సమస్యను వెంటనే పరిష్కారం దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

### తప్పనిసరి పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు సీపీఎం మద్దతు!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః “బీజేపీ నయవంచన -10పంవత్సరాల నిరంకుశ పాలన 10దారుణ మోసాలు” శీర్షికన రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఓ బుక్‌లెట్‌ను ప్రచురించి సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో విడుదల చేసింది. వినయ్‌కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్‌కు తప్పనిసరి పరిస్థితుల్లో సీపీఎం మద్దతు తెలుపుతుందన్నారు.కాంగ్రెస్ , బీజేపీలు చేసిన ఎన్నో చారిత్రిక తప్పిదాలు దేశప్రగతిపై ప్రభావం చూపాయన్నారు. కేంద్రస్థాయిలో లోక్‌సభఎన్నికల సందర్భంటో కాంగ్రెస్‌కు సీపీఎం మద్దతు తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి రవి పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వరనగర్ కాలనీలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. . ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, భూపతి అశోక్, సాయి కుమార్, వసంతరావు, బోదాసు రవి, శివాజీ, నవీన్ గౌడ్, పూస రమేష్, కత్తుల రాజ్ కుమార్, మోహన్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, కొయ్యడ జయపాల్, నరహరి, మౌల, అజయ్, కుమార్, చక్రవర్తి, నిసార్ అహ్మద్ గోరి, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, మహిళా నాయకులు భూలక్ష్మి, అలివేలు, భారతి, రత్నమాల, లక్ష్మి, లావణ్య, శారద, శ్రీవాణి కొమురమ్మ, మరియు వివిధ పార్టీల నాయకులు, కార్మిక నాయకులు, పారిశుధ్య, ఇతర సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

### ప్రచారంలో ముందున్న బీఆర్ఎస్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః గాంధీనగర్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ గెలుపు కోసం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువనేత ముఠాజయసింహాలు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పద్మారావు గౌడ్‌ను గెలిపించాలనిప్రజలను కోరారు.

### మియాపూర్ డివిజన్‌లో సత్యం రావు ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ రంజిత్ రెడ్డి మద్దతుగా ఎన్నికల ప్రచారం



హఫీజ్ పెట్ ,మేజర్ న్యూస్ : చేవెళ్ళపార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పిసిసి ప్రతినిధి సత్యం రావు ప్రత్యేక ప్రచార సారథి గా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ లో గల టాకీ టౌన్ నుండీ విడియా కాలనీ, టేకు నర్సింహనగర్, చిరంజీవి నగర్ , ప్రగతి ఎంక్లేవ్, మియాపూర్ లలో డప్పు వాయిద్యాలతో , బాణా సంచా కాల్చి మహిళలు బోనం ఎత్తుకుని వినూత్నంగా ప్రదర్శన చేస్తూ చేతి గుర్తుకు ఓటు వేయండి, రంజిత్ రెడ్డి ని గెలిపించండి అంటూ నినాదాలు చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు, రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను చూసి ఎంపీ గా రంజిత్ రెడ్డి కి ఓటు వేయండి కాంగ్రెస్ పార్టీ కీ మద్దతు ఇవ్వండి అని ఆయన ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యఈ క్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రతిభ, మీనా లు బ్లాక్ ప్రెసిడెంట్ ఇలియాస్ షరీఫ్ , ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నడిమింటి కృాఎష్ణ, కాట నరసింహా గౌడ్, తాండ్ర రామచందర్ గౌడ్ , రాజి రెడ్డి ,స్టేట్ మైనారిటీ వైస్ చైర్మన్ మహ్మద్ జమీర్, రంగా రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి భరత్ గాంధీ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ రావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ మైనారిటీ సెల్ నాయకులు జమీల్, సినియర్ నాయకులు మన్నేపల్లి సాంబశివ రావు, మియాపూర్ డివిజన్ నాయకులు దోర్నాల రవికుమార్ గౌడ్, రాంబాబు, సురేష్ యాదవ్, ప్రవీణ్ , నవీన్, మధు, మహిళలు పాల్గొన్నారు.

### చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా మార్చాలి : కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి పార్టీని తిరుగులేని శక్తిగా తయారు చేయాలని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపుకై కృాఎషి చేయాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి సోదరుడు నరేందర్ రెడ్డిల సమక్షంలో ఆల్విన్ కాలనీ ఫేస్ 1 కాలనీకి చెందిన బిఅరెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కాలనీ అధ్యక్షుడు అయిన బత్తిన వెంకటేష్ గౌడ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృాఎష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, గిరి ప్రసాద్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, కృాఎష్ణ ముదిరాజ్, సయ్యద్, యదగిరి, నరసింగరావు, రఘు, హేమలత, ఖదీర్, నరసింహా రెడ్డి, వెంకటస్వామి, సోమయ్య గౌడ్, సాంబయ్య, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలుపు -ఎల్బీనగర్ అభివృద్ధికి మలుపు



- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్
- నిర్విఘ్నంగా ఆరు గ్యారెంటీలు అమలు
- బీఆర్ఎస్- బిజెపిలవి అసత్య ఆరోపణలు
- బడుగు- బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం
- కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ ;ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృఎద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కోరారు .డివిజన్ పరిధిలోని కాకతీయ కాలనీలో నిర్వహించిన ఎన్నికల సమావేశానికి మాజీ కార్పొరేటర్ ముద్ర బోయిన శ్రీనివాసరావు, ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి హాజరైనారు. ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేసిందని ఆయన పేర్కొన్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అట్టి ఆరోపణలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పథకాలు పొందిన లబ్ధిదారులు తీవ్రంగా ఖండించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గం ఏర్పడ్డ నాటి నుండి రాష్ట్ర అభివృఎద్ధి కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం కృాఎషి చేస్తున్నారని తెలిపారు. మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం ,200 యూనిట్లలోపు కరెంటును వినియోగించుకున్న వారికి ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందిన వారికి పది లక్షల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ గృాఎహాలను మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళలకు 500 రూపాయలకే సిలిండర్ను అందిస్తున్నట్లు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో నాడు ఎమ్మెల్సీ కోడ్ ఉన్నందున అట్టి పథకాలు అమలు కాలేదని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ అయిపోయిన మరుసటి రోజు నుండి ప్రతి పథకము అమల్లో ఉంటుందన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి బిజెపి టిఆర్ఎస్ పార్టీలు తమ ఉనికిని కాపాడుకోవడం కోసం ప్రభుత్వం పై వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ముద్ర పోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు పల్సమ్ శ్రీధర్ గౌడ్,మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, వసంత, సూర్జన్ని, జ్యోతి,శ్రీధర్ గౌడ్, శివ గౌడ్,అమీర్, ప్రవీణ్ రెడ్డి, రోహిత్, నరేందర్, శ్రీనాథ్ రావు,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఫైర్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ ప్రచార సభలలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ గారి పైన తప్పుడు ఆరోపణ చేస్తున్నారని, సంస్కారం లేని భాషను ఉపయోగిస్తున్నారని బిజెపి సీనియర్ నేత, ఆ పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాదులోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన ఆయన రేవంత్ రెడ్డి భాష తెలంగాణ గౌరవాన్ని తగ్గిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి గాడిద గుడ్డు ఇచ్చిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గత పది ఇళ్లలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రాష్ట్రానికి కోట్లాది రూపాయలను వివిధ సంక్షేమ పథకాల రూపంలో అందించిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి వివరించారు. ఉచిత బియ్యం, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర, రైతులకు సబ్సిడీపై ఎరువులను అందించిన విషయాన్ని ఆయన వివరించారు. ఆరు గ్యారెంటీ ల పేరు చెప్పి, రుణ మాఫీ పేరు చెప్పి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు గాడిద గుడ్డుని ఇస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. వ్యక్తిగత విమర్శలు వద్దు..

సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పైన, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి తన పైన వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి హితవు పలికారు. రంజిత్ రెడ్డి తన పైన, తన ప్రధాన అనుచర్లపైన గతంలో తప్పుడు కేసులు పెట్టించాడని ఆరోపించారు. ఆయనకు దమ్ముంటే భార్య, తల్లిపై విమర్శలు మాని ప్రజా సమస్యలపై స్పందించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. గత ఐదేళ్లలో రంజిత్ రెడ్డి చేవెళ్ల నియోజకవర్గం ఇలాంటి ఉపయోగకరమైన పనులు చేయలేదని అన్నారు. ఈసారి ఎన్నికల్లో ఓటమి ఖాయం అని తెలిసే తన మెజార్టీని తగ్గించేందుకు తన పేరుతోనే ఉన్న కొంత మందితో నామినేషన్లు వేపిచ్చి ప్రజలను అయోమయానికి గురిచేసి ఎందుకు ప్రయత్నిస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు.రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకం కాదు..భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ విధానాలను ముందుకు తీసుకుపోతుందన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. అంబేద్కర్ చూపిన మార్గంలో రిజర్వేషన్లను కొనసాగిస్తామని వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయమని ఆయన స్పష్టం చేశారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని ఆయన తప్పుపట్టారు. రాజ్యాంగ స్ఫూర్తికి, సుప్రీంకోర్టు తీర్పులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కొన్ని వర్గాలకు మాత్రమే రిజర్వేషన్లు కల్పించిందని, వాటిని మాత్రమే భారతీయ జనతా పార్టీ రద్దు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నిజమైన మతతత్వ పార్టీ అని, అందుకే ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ వయనాడు పారిపోయి పోటీ చేస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఈ సమావేశంలో బీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంద్రశేఖర్ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సునీత, పోరెడ్డి కిషన్, మల్లేష్, నందు తదితరులు పాల్గొన్నారు.



# అమలుకు నోచుకోని హామీలపై గద్దె నెక్కిన కాంగ్రెస్: ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ;అమలుకు నోచుకోని అబద్ధాల హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ , ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల కోసం మళ్ళీ అబద్ధాల హామీలతో ప్రజల ముందుకు వచ్చి మాయమాటలు చెబుతున్నారని మహేశ్వర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. శుక్రవారం సరూర్నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం కృాఎషి చేసే కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నేతృాఎత్వంలో భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. బిజెపి దేవుడి పేరుపై రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలలకే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. దీంతో ప్రజలు మళ్ళీ కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని తెలిపారు. ప్రచారంలో సరూర్నగర్ ,ఆర్కే పురం డివిజన్లో తిరుగుతుంటే ఈ డివిజన్ కార్పొరేటర్లు చేసిన అభివృాఎద్ధి కనబడటం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాన్ని ఎండగట్టి చేవెళ్లలో కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. త్వరలో బిఆర్ఎస్ లో భారీ చేరికలు ఉంటాయని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలోనే అందరికీ సముచిత గౌరవము, న్యాయం ఉందని, ఇతర పార్టీలో గౌరవం లేక మళ్లీ పార్టీలోకి తిరిగి వస్తామని అంటున్నారని తెలిపారు. ఆకుల అరవింద్ మాట్లాడుతూ కాంగ్రెస్ లో రెడ్లకే గౌరవం ఉందని, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు గౌరవం లేదన్నారు.కేఎల్ ఆర్ కు నియోజకవర్గం పై అవగాహన లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంకిరెడ్డి, అశోక్, ఋషి ,సుధామ, ఇస్మాయిల్,జహీర్, ఉషా తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ గెలుపు ఖాయం : పులిగొల్ల శ్రీ లక్ష్మీ యాదవ్



అల్లాపూర్, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ రోజురోజుకు ప్రజల మద్దతు పెరుగుతూ వస్తుందని బిజెపి అల్లాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీలక్ష్మి వులి గొల్ల యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ న్యూ రామారావు నగర్ గణేష్ నగర్లలో ఈటెల రాజేందర్ డోర్ టు డోర్ ఎన్నికల ప్రచార కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి యాదవ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృాఎద్ధిని చూసి త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలిపిస్తే మన డివిజన్ ఎంతో అభివృాఎద్ధి చెందుతుందని, అదేవిధంగా పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బిజెపికి ఈసారి ప్రజలు బ్రహ్మరథం పట్టాలని సూచించారు. గడచిన పదేళ్ల అభివృాఎద్ధిని చూసి మోదీ నాయకత్వాన్ని గుర్తించి ఓటు వేయాలని, అదేవిధంగా రేపటి తరాలకు మంచి భవిష్యత్తు అందాలంటే ఒక బీజేపీ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి మైనారిటీ జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్, మరియు ఎస్సీ మోర్చ అధ్యక్షులు మల్లేష్, రామ్మోహన్, శివ యాదవ్, పాల శ్యామ్, వసంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు శుక్రవారము ఉదయము ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ పరిదిలోని ఉషోదయ కాలనీ, కాజ్ బాగ్ , ఒల్డ్ విలెజ్ , సాయి కాలనీ , రంగ నాయకుల గుట్ట , సుదీర్ కుమార్ కాలనీ , బంజారా కాలనీలలో హయత్ నగర్ డివిజన్ అద్యక్షులు చెన్నగొని రవీందర్ గౌడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి , టి పి సి సి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ , ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ , రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , టి పి సి సి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి పాల్గొని ఇంటిటికి తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేసీ భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు . ఈ ప్రచారంలో గుర్రం శ్రీనివాస్ రెడ్డి , ఎల్బీనగర్ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి , భీమిడి రామకృాఎష్ణ రెడ్డి, పన్యాల జైపాల్ రెడ్డి , బొంగు వెంకటేష్ గౌడ్ , లింగం సందీప్ , కళ్లెం నరసింహా రెడ్డి, కళ్ళెం సుజాత రెడ్డి , గోవర్ధన్ నాయక్ , సీతారామ్ నాయక్ , కల్యాణ్, గణపతి, సర్వేశ్ తదితరులున్నారు.

## సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కో ఆర్డినేటర్‌గా కన్నా మహేష్‌కుమార్



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్‌గా ఎల్బీనగర్ నియో జకవర్గంనకు చెందిన కన్నా మహేష్ కుమార్ నియ మితులయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ దీపా దాస్ మున్షీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ పార్టీ విజయం మహేష్‌కుమార్ భాగస్వామి అయ్యారు. అందులో భాగంగా నేడు కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ అసెంబ్లీ నియజకవర్గం కో ఆర్డినేటర్‌గా నియమించారు. నాపై నమ్మకంతో తనను సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కో ఆర్డినేటర్‌గా నియమించినందుకు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పార్టీ ఇన్‌చార్జ దీపాదాస్‌మున్షీ, రేణుకాచౌదరిలకు మహేష్‌కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

## జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలంటూ ముజీబ్‌హుస్సేనీకి ఉద్యోగుల విన్నపం



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ఃహైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు ఏదుర్కొంటున్న పలు పెండింగ్ సమస్యలను పరిష్కరించాలంటూ పలువురు ఉద్యోగ సంఘాల నేతలు టి.ఎన్.జి.ఓ. యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనినీకల్సి విన్నవించారు. సుమారు పది నెలలుగా పాసై పెండింగ్‌లో ఉన్న జి.పి.ఎఫ్. బకాయిలు, మెడికల్ రీయంబర్స్‌మెంట్,సరేండర్ లీవ్ ఏన్‌క్యాష్‌మెంట్ బకాయి నిధులు విడుదల కాకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నామని వారు మొరపెట్టుకున్నారు. మే,జూన్ మాసంలో పిల్లలకు పుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు,కాలేజీ అడ్మిషన్లు,ఇతర అత్యవసర పనులకి డబ్బులు ఎంతో అవసరం ఉన్నందున,రాష్ట్ర ప్రభుత్వం తక్షనమే నిధులను విడుదల చేయించేవిధంగా తగిన చొరవ తీసుకోవాలని వారు విన్నవించారు. అందుకు ఎస్.ముజీబ్‌హుస్సేనీ స్పందిస్తూ టి.ఎన్.జి.ఓ.యూనియన్‌పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి నమ్మకం ఉందని, ఉద్యోగులు ఏమాత్రం ఆధైర్యపడే అవసరం లేదని, సమస్యలు వెంటనే పరిష్కరించబడతాయని ఆయన తగిన హామీ ఇచ్చారు.

## జిఆర్ఎం ఓవర్సీస్ ప్రీమియం బాస్మతి బియ్యాన్ని ఒమన్‌కు సరఫరా చేయడానికి తొలి ప్రభుత్వ అనుమతిని పొందింది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: జిఆర్ఎం ఓవర్సీస్ లిమిటెడ్ 4,500 ఎం.టి ప్రీమియం బాస్మతి బియ్యాన్ని సరఫరా చేయడానికి ఒమన్ సుల్తానేట్ వ్యవసాయ, మత్స్య సంపద జలవనరుల మంత్రిత్వ శాఖ నుండి తన మొదటి ఆర్డర్‌ను అందుకుంది, దీని విలువ 465 మిలియన్ రూపాయలు.ప్రభుత్వం అనుమతి ప్రాంతంలోని సంస్థలు జిఆర్ఎం ఓవర్సీస్‌కు 7,00,000 ఎం.టి బాస్మతి రైస్ యొక్క మొత్తం పరిమాణంతో గణనీయమైన లక్ష్య మార్కెట్‌ను తెరుస్తుంది.23లో భారతదేశం నుండి జరిగిన మొత్తం ఎగుమతుల్లో సింహభాగం 78% కలిగి ఉన్న బాస్మతి రైస్‌ను మేనా ప్రాంతం అతిపెద్ద దిగుమతిదారుగా కలిగి ఉంది, అయితే యూరప్ 6.9% మరియు అమెరికా+ కెనడా 6.6% (23) సహకారం అందించాయి. జి.అర్.ఎం ఓవర్సీస్ తన ఎగుమతి వ్యాపారంలో 95% మెనా ప్రాంతానికి మరియు మెనా ప్రాంతంలోని టాప్ 5 బాస్మతి రైస్ ఎగుమతిదారులలో ఒకటిగా స్థిరపడినందున, వ్యూహాత్మకంగా తన స్థానాన్ని నిలబెట్టుకుంది.మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్. అతుల్‌గార్గ్ ఇంకా ఇలా అన్నారు, భారత బాస్మతి బియ్యం యొక్క అతిపెద్ద వినియోగదారులలో ఒకటైన ఒమన్ సుల్తానేట్ నుండి ఈ తొలి ఆర్డర్‌ను అందుకున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఇది మా బాస్మతి బియ్యం నాణ్యతను మరియు పెరుగుతున్న డిమాండ్‌ను ఒమన్ గుర్తించడాన్ని సూచిస్తుంది. బాస్మతి బియ్యం యొక్క అతిపెద్ద వినియోగదారు ప్రాంతమైన మధ్యప్రాచ్యంలోని సాధారణ వ్యాపార అవకాశాలకు ఈ ఆర్డర్‌ను మేము ఒక గేట్‌వేగా చూస్తున్నామనీ అన్నారు.

## విధులను ఆటంకపరిచిన వ్యక్తులకు జైలు శిక్ష

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : పోలీస్ అధికారుల విధులను ఆటంకపరచిన ఇద్దరు వ్యక్తులకు నాంపల్లి వి ఎస్పిఎల్ ఎంఎం కోర్టు మెజిస్ట్రేట్ సింగవరపు సత్యనారాయణ ఐదు రోజుల జైలు శిక్షను విధించారు. నారాయణగూడ స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ నరేష్ కుమార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. స్టేషన్ పరిధిలో గురువారం రాత్ర పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్ అధికారులను తాగిన మైకంలో విధులను ఆటంక పరచడమే కాకుండా దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. జాంబాగ్ కు చెందిన సాయి మారుతి (25), సాయి కృాఎష్ణ (34) లను శుక్రవారం కోర్టులో హాజరు పరచగా వివరాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ వీరికి యు /ఎస్ 186 ,188, ఐపిసి 61 బి మరియు 70 ఏ సిపి యాక్ట్ కింద ఐదు రోజులు శిక్ష విధించారని వెల్లడించారు. విధినిర్వహణలో ఉన్న పోలీస్ అధికారుల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించిన, విధులకు ఆటంకపరచిన నేరముగా పరిగణించాల్సి వస్తుందని ఇన్స్పెక్టర్ ఈ చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

## అతూల్ కుమార్ అంజన్‌కు సిపిఐ నాయకుల ఘన నివాళి

అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (మే 03) : ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి, సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యుడు అతూల్ కుమార్ అంజన్ మృతి చెందిన సందర్భంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండల సిపిఐ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రావినారాయణ రెడ్డి నగర్ కాలనీలో ఆయన చిత్ర పటానికి వివిద ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లుర్పించారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ అతూల్ కుమార్ అంజన్ సిపిఐ పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి ఎదిగి జాతీయ కౌన్సిల్‌లో అనేక పదవులు చేపట్టారన్నారు. పార్టీలో అంతర్గత సమస్యలు వచ్చినప్పుడు సంస్థాగతమైన నిర్ణయాలు తీసుకోవడంలో సిద్ధహస్తుడన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు.

# సీతాఫలమండిలో కేటీఆర్ రోడ్ షో



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీఆర్శ్రీస్ పార్టీ సికింద్రాబాద్ ఎం.పీ. అభ్యర్థి టి. పద్మారావు గౌడ్ గారికి మదద్తుగా సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని అడ్డగుట్ట, సీతాఫలమండి డివిజన్‌లలో జరిగిన రోడ్ షో లో పాల్గొని ప్రసంగించిన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బి.ఆర్.ఎస్. పార్టీ ఎం.పి. అభ్యర్థి టి. పద్మారావు గౌడ్... ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్‌లు సామల హేమ, లింగాని లక్ష్మి ప్రసన్న, కంది శైలజ, రాసురి సునీత, బి.ఆర్.ఎస్. పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్, కిషోర్ గౌడ్, కిరణ్ గౌడ్.. పెద్ద ఎత్తున కేటీఆర్, పద్మారావు గౌడ్‌లకు ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు..

ఎం.పి. అభ్యర్థి పద్మారావు గౌడ్ కామెంట్స్...

మా అన్న కేసీఆర్ నన్ను పిలిచి ఎం.పి.గా నిలబడు అని చెప్పి పంపిండు. అమిత్ షా, యోగి ఆదిత్యనాథ లాంటి వారు కార్పొరేటర్ ఎన్నికలప్పుడు వచ్చిన కూడా బిఆర్ఎస్ పార్టీకే పట్టం క ట్టింద్రు. నాడు గల్లీలో గెలిసినం, నేడు ఢిల్లీలో గెలుస్తాం. ప్రతి గడప గడపలోని అక్కచెల్లెలు, అన్నదమ్ములు నాకు బాగా తెలుసు. సికింద్రాబాద్‌లో లక్ష మెజారిటీతో గెలిచి చరిత్ర సృష్టించబోతున్నాం. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో 11 శాతం ముందంజలో ఉన్నాం.

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ కామెంట్స్..

2014లో బడే భాయ్ మోడీ మస్త్ కథలు చెప్పిండు. రూ.15 లక్షలు, ప్రతి ఒక్కరి కి ఇళ్ళు, ప్రతి ఇంటికి నల్లా, రైతుల ఆదాయం డబుల్ అని పెద్ద పెద్ద బిల్డప్‌లు ఇచ్చిండు. హైదరాబాద్‌లో వరదలు వస్తే రూపాయి ఇయ్యలే. మెట్రోకు పైసా ఇయ్యలే. కానీ గుజరాత్‌లో వరదలు వస్తే మాత్రం మోడీ ప్రత్యేక విమానం వేసుకొని పోయి వెయ్యికోట్లు ఇచ్చిండు. గుజరాత్ వాళ్లే ప్రజలా? హైదరాబాద్ వాళ్లు ప్రజలు కాదా? అడ్డగుట్టకు, సీతాఫలమండి డివిజన్, సికింద్రాబాద్‌కు ఏం చేసినవో చెప్పి ఓటు అడిగే దమ్ముందా కిషన్ రెడ్డికి. సిగ్గు లేకుంవడా ఐఐటీలు ఇచ్చినమని చెప్పుకుంటున్నారు. ఒక్క స్కూల్ కూడా ఇయ్యలేదు. ఈ ప్రధాని మోడీ పప్పు, ఉప్పు, చింతపండు అన్ని పిరం చేసిన పిరమైన ప్రధాని. నేను చెప్పింది అబద్దమని కిషన్ రెడ్డి నిరూపిస్తే నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఈసారి సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యుడు కావాలె. హైదరాబాద్‌లో మీరు మాకు ఎక్కువ సీట్లు ఇచ్చారు. అందుకు మీకు రుణపడి ఉంటాం. జిల్లాలో ఉన్నవారే మోసపోయారని మీరు బాధపడుతున్నారు. బడేభాయ్ బడా మోసం. రేవంత్ రెడ్డిది కూడా బడా మోసమే. బస్సు ఫ్రీ, మహిళలకు రూ.2500, వృద్ధులకు 4వేలు, తులం బంగారం, స్కూటీలు ఇస్తా అన్నాడు. రేవంత్ రెడ్డి చెప్పిన వాటిలో ఒక్కటైనా వచ్చిందా? కాంగ్రెస్ వస్తే మంచి కాదని ముందే చెప్పినం. వాళ్ల కాళ్లు మంచివి కావు. కాంగ్రెస్ వచ్చింది రాష్ట్రంలో కరెంట్, నీటి కష్టాలు మొదలైనయ్. కేసీఆర్ సీఎం కాలేదని మీరు బాధపడుతున్నారు కదా?.. 10-12 సీట్లు మీచరు మాకిస్తే మళ్లీ రాష్ట్ర రాజకీయాలను కేసీఆర్ శాసిస్తారు. 2014, 2019 లో బీజేపీని రాష్ట్రంలో ఓడించింది బీఆర్ఎస్ మాత్రమే. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ తీస్‌మార్ ఖాన్లను ఓడించింది కూడా బీఆర్ఎస్ మాత్రమే. ఒక్కటే ఓటుతో అటు బడాభాయ్, చోట భాయ్ కు బుద్ధి చెప్పాలె. కేసీఆర్ గారికి తమ్ముడి లాంటి నేత పద్మారావు గౌడ్. ఎన్ని కష్టాలు వచ్చినా సరే పద్మారావు గౌడ్ గారు కేసీఆర్‌తోనే ఉన్నారు. ఒక్క సికింద్రాబాద్ నుంచే పజ్జన్నకు 60 వేల మెజార్టీ ఇవ్వాలె..

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మళ్లీ గెలిపించాలి : జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి

సీతాఫలమండి, మేజర్ న్యూస్: దేశంలో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. నీతి నిజాయితీతో కూడిన పాలన కావాలని తిరిగి నరేంద్రమోడీని ప్రధాన మంత్రి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలకు ఎన్నికల బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సి. కే. శంకర్ గారు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, అంబాల రాజేశ్వరరావు, లావణ్య, ఎస్ ఆనంద్, కిట్టు పాల్గొన్నారు.



## ఎల్ కె పి సెక్యూరిటీస్ లిమిటెడ్ 24 ఆర్థిక సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలను సాధించింది

LKP Securities Limited

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రముఖ ఆర్థిక సేవల ప్రదాత ఎల్ కె పి సెక్యూరిటీస్ లిమిటెడ్ 24 త్రైమాసిక మరియు 24 లో అత్యుత్తమ ఫలితాలను సాధించింది అని సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. 31 మార్చి, 2024తో ముగిసిన త్రైమాసికంలో (కన్సాలిడేటెడ్) కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం రూ. 3278 లక్షలు, 34.20% శాతం తో వృాఎద్ధి నీ పొందినట్లు పేర్కొన్నారు.31 మార్చి, 2024తో ముగిసిన సంవత్సరానికి (కన్సాలిడేటెడ్), కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం రూ. 9735 లక్షలు, సంవత్సరానికి 23.32% పెరుగుదల సాధించిందని పేర్కొన్నారు. ఎల్.కే.పి సెక్యూరిటీస్, 1948 నుండి విశిష్ట ఆర్థిక సేవల ప్రదాత, విశ్వాసం, పెట్టుబడి మరియు వృాఎద్ధి విజయవంతమైన సంపద సృాఎష్టికి మూలాధార సూత్రాలు అనే నమ్మకంపై స్థిరంగా ఉంది. దాని క్లయింట్‌ల శ్రేయస్సు కోసం అంకితం చేయబడింది, ఇది అనుభవం లేని వ్యక్తులు లేదా అనుభవజ్ఞులైన వారి ఆర్థిక లక్ష్యాల వైపు ఖాతాదారులను ముందుకు తీసుకెళ్లడానికి రూపొందించిన అనుకూల పెట్టుబడి పరిష్కారాలను అందిస్తుంది.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఏకీకృాఎతం చేయడం ద్వారా మరియు కొనసాగుతున్న పరిశోధన మరియు అభివృాఎద్ధిలో పెట్టుబడి పెట్టడం ద్వారా, ఎల్.కే.పి సెక్యూరిటీస్ ఆర్థిక రంగంలో అగ్రగామి పురోగతికి కట్టుబడి ఉంది. మార్కెట్ అభివృాఎద్ధి చెందుతున్నప్పుడు, పోటీగా ఉండటానికి కంపెనీ తన సేవలు మరియు సమర్పణలను నిరంతరం మెరుగుపరుస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## కమలాపురి కాలనీలోని స్టోన్ క్రాఫ్ట్ ఎదురుగ ఫుట్ పాత్ ఆక్రమించి నిర్మాణంపై ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌కి ఫిర్యాదు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: కమలాపురి కాలనీలోని స్టోన్ క్రాఫ్ట్ షాప్ ఎదురుగ ఉన్న ఫుట్ పాత్ ను ఆక్రమించి పంక్చర్ షాప్ మరియు ఇంకో షాప్ నిర్మించడం జరిగిందనీ , మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఇలాంటి ఆక్రమణలు జరుగుతున్నాయని స్థానికులు అగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆక్రమణ దారుల వద్ద ఎలాంటి డాకుమెంట్స్ లేకుండానే ఫుట్ పాత్ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపట్టారనీ , అదికారులు ఇలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించి అక్రమంగా నిర్మించిన నిర్మాణాల ను వెంటనే తొలగించాలని స్థానికంగా వుంటున్న టి. శ్రీనివాస్ అనే వ్యక్తి ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ కి శుక్రవారం పిర్యాదు చేసినట్లు తెలిపారు. మీడియా ప్రతినిధుల తో అయన మాట్లాడుతూ ఏటువంటి టైల్స్ షాప్ డాక్యుమెంట్ ప్రకారం ఇది 60 మరియు 15 రోడ్ ఉండాలి కానీ పక్కన ఉన్న ఫుట్ పాత్ ఆక్రమించి షావులు పెట్టి అక్రమ వ్యాపారం చేస్తూ స్థానికులను బెదిరిస్తున్నారనీ ప్రశ్నించారు . ఈ ఫుట్ పాత్ పైన ఉన్నటువంటి అక్రమ నిర్మాణాన్ని తొలగించి ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల దేనని అన్నారు.ఎలాంటి స్థల నిర్మాణ పత్రాలు లేకున్నా ఇదేంటనీ అడిగిన వారిని మా వద్ద రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ ఉన్నాయి అని , డాకుమెంట్స్ చూపించమని అడిగిన వాళ్ళను నీ అంతు చూస్తామని బెదిరిస్తూన్నారనీ వాపోయారు.కమిషనర్ వెంటనే సదరు ఆక్రమణదారుల యొక్క డాకుమెంట్స్ చెక్ చేసి వారు ఆక్రమించిన ఫుట్ పాత్ను కాళీచేయించి స్థానికులకు కలుగుతున్న అసౌకర్యాన్ని దూరం చేయాలని పిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిపారు

# చేయి గుర్తుకు ఓటేద్దాం - సునీతమ్మను గెలిపించుకుందాం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రజా సంక్షేమం కోసం, ఎల్బీనగర్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి కోసం పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మ యాదవ్ అన్నారు. మల్కాజ్‌గిరి పార్ల మెంట్

**వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్**

ఎన్నికలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు వనస్థలిపురం డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని సద్గురు నగర్, గుంటి జంగయ్యనగర్, పార్ధీవాడ, యశోదనగర్ కాలనీ, శ్రీకృష్ణనగర్, రేడియో కాలనీలలో గడప గడపకు ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునితమహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కుట్ల నర్సింహ్మయాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో ఎంపిగా ప్రాతినిధ్యం కావడంతో ఎల్బీనగర్‌పై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ప్రాంత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం మహిళా అద్యక్షురాలు స్వర్ణమాధవి, నాయకులు వేములయ్యగౌడ్, వనస్థలిపురం డివిజన్ మహిళా అధ్యక్షురాలు భాను, వనస్థలిపురం డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీను, నాయకులు కవిత, స్వప్న, రత్నకుమారి, నరేష్, సంతోష్, మధుసూదన్, బాలక్రిష్ణ, నర్సింహ్మ, దుర్గేష్, షాహిద్, నారాయణ, రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి భాగస్వామి కాంగ్రెస్ పార్టీ కె ఆప్ పార్టీ మద్దతు

**- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం రక్షణకై 'ఇండియా' కూటమి భాగస్వామి కాంగ్రెస్ కె ఆమ్ ఆద్మీ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతున్నామని, లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ వెల్లడించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... గత పది ఏళ్ళ బీజేపీ నిరంకుశ పాలనలో దేశంలో విధ్వంసం జరిగింది తప్ప అభివృద్ధి ఎక్కడ లేదని ధ్వజమెత్తారు. అసహనం, అశాంతి, నిరుద్యోగం అధిక ధరలతో దేశ ప్రజల జీవన పరిస్థితులు పూర్తిగా దెబ్బతిన్నాయని చెప్పారు. పది ఏళ్ళ పాలనలో ప్రధాని మోదీ ఏమి చేసాడని చెప్పక, ఓటమి భయం తో మోదీ అసహనానికి గురవుతూ స్థాయి దిగజారి విద్వేష పూరిత ప్రసంగాలు చేస్తున్నాడని అన్నారు. భారత దేశానికి ప్రధానిగా ఉన్న విషయాన్నీ మర్చిపోయి మోదీ ఒక మతానికి ప్రతినిధిగా మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. అధికారక దాహంతో తాను ప్రధానమంత్రి అన్న సోయి కూడా లేకుండా మైనారిటీలను లక్ష్యంగా చేసుకోవడం దుర్మార్గమన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడుతూ ,సహనం శాంతియుత ప్రజల మధ్య చిచ్చుపెట్టడం దేశానికి ప్రమాదకరం అని అయన తెలిపారు. మళ్ళీ మోదీ అధికారంలోకి వస్తే అంబేద్కర్



అందించిన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం ఏది ఉండదని, కేవలం మతతత్వ నియంతృత్వ పాలనా కొనసాగుతుందని దేశ ప్రజలు దీనిని గుర్తించి బీజేపీ ను తరిమి కొట్టాలని అయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఆప్ శ్రేణులు 'ఇండియా' కూటమి భాగస్వామి కాంగ్రెస్ పార్టీ కి ప్రచారం చేసి, కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలనీ డాక్టర్ దిడ్డి సుధాకర్ విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ఆప్ కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, డా సాల్మన్ రాజ్, డా. అన్సారీ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన తెలంగాణ వికలాంగుల సంఘాల జేఏసీ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ వికలాంగుల సంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని కన్వీనర్ డాక్టర్ నారా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం బషీర్బాగ్ ,ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ వికలాంగుల సంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ నారా నాగేశ్వరరావు మాట్లాడారు.. కాంగ్రెస్ మేనిఫెస్టో దేశ వ్యాప్తంగా ఉన్న వికలాంగులను ఆకర్షించిందని అన్నారు. వికలాంగుల చట్టాన్ని పటిష్ట పరచడమే కాకుండా బ్రెయిలీ భాషకు గుర్తింపును తమ మేనిఫెస్టోలో పొందుపరచడం అభినందనీయమని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పెన్షన్ తప్ప వికలాంగులకు చేసింది ఏమీ లేదని వెల్లడించారు. వికలాంగుల సంక్షేమములో బిజెపి వారిది చవతి తల్లి ప్రేమల ఉందని అన్నారు. పదేళ్లలో వారు వికలాంగుల సంక్షేమానికి బడ్జెట్లో చేసిన కేటాయింపులు తమకు ఏమాత్రం సరిపడలేవని ఆవేదన చెందారు. 2016 వికలాంగుల హక్కుల చట్టంలో బిజెపి నాలుగు శాతం రిజర్వేషన్లనే కల్పించారు .దీనిని కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు శాతం రిజర్వేషన్లకు ఆమోదించిన, బిజెపి ప్రభుత్వం నాలుగు శాతానికే పరిమితం చేసిందని వాపోయారు.ఎన్ హెచ్ ఎఫ్ డి సి సంస్థకు ఎలాంటి నిధుల కేటాయింపు లేవని, ఖాళీగా ఉన్న వికలాంగుల ఉద్యోగాలను భర్తీ చేయలేదని, జాతీయస్థాయిలో వికలాంగుల ప్రధాన కమిషనర్ పోస్టును మరియు జాతీయ ట్రస్ట్ కు చైర్మన్ ను కూడా నియమించలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రణాళికలను ఏర్పాటు చేసి అందులో వికలాంగుల సంక్షేమం గురించి విస్తృత పథకాలను ప్రవేశపెట్టడం గర్వించదగిన విషయం అన్నారు. అందుకే తాము తెలంగాణలో 21 రకాలుగా ఉన్న 20 లక్షల వికలాంగులు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్కు అండగా నిలుస్తామని వారు తెలిపారు . 17 పార్లమెంట్ నియోజకవర్గాలలో తమ వికలాంగులు కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి ప్రచారం నిర్వహించనున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంట్ ఫర్ ది డిసేబుల్డ్ చైర్మన్ జి గంగారం, అఖిలభారత దివ్యాంగుల ఐక్యవేదిక అధ్యక్షులు పి సుధాకర్ వర్మ ,డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డే అధ్యక్షులు ప్రసాద్, దివ్యాంగుల మహిళా సాధికారత సంఘం అధ్యక్షులు ఎన్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## దూసరి మధు గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన యువత



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః సీనియర్ బీఆర్ఎస్ నాయకులు దూసరి మదు గౌడ్ ఆధ్వ ర్యంలో వనస్థ లిపురం డివిజన్‌కు చెందిన పలువురు యువకులు శుక్రవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కే.సీ.ఆర్ సారధ్యంలో తెలంగాణ అభివృద్ధి సాధిస్తుందనే సంకల్పంతో యువత బీఆర్ఎస్ వైపు చూస్తున్నారన్నారు. పార్టీలో చేరిన యువత బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చేగోని విఠల్‌గౌడ్, రామక్రిష్ణ, నిఖిల్, రోహిత్, సంపత్, పవన్, హరీష్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మారావు గెలుపుకోసం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సికింద్రాబాద్ లోక్‌సభనియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ గెలుపుకోసం హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్‌పర్సన్ కే.ప్రసన్నారామ్మూర్తి. బీఆర్ఎస్‌నేత కే.రామ్మూర్తి, కే.రోహిత్‌లు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారుఏ. బీఆర్ఎస్ గెలుపు తథ్యమని ప్రసన్నారామ్మూర్తి పేర్కొన్నారు. ఖైరతాబాద్‌లో దానం నాగేందర్‌కు గట్టిగా బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. బీజేపీ ని ఓడించడం పక్కా అని , బీఆర్ఎస్ నేత టి.పద్మారావు గౌడ్ గెలుపు నూరుశాతం తథ్యమని కే.ప్రసన్నారామ్మూర్తి ధీమా వ్యక్తంచేసారు.

# నిర్మాణ కార్మికుల పిల్లల కోసం రెండవ మేరు అవేక్ష డే కేర్ సెంటర్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లో నిరుపేద కుటుంబాలకు సాధికారత, పిల్లలకు విద్యాబోధన, బాలకార్మికుల పోరాటానికి సంబంధించి ఒక ముఖ్యమైన కార్యక్రమాన్ని మేరు ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ మేఘనా గోరుకంటి, జూపల్లి అండ్ మై హోమ్ కన్‌స్ట్రక్షన్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ రామురావు జూపల్లి రెండవ మేరు అవేక్షా డే సెంటర్ ను ప్రారంభించారు. మే 1న కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెల్లాపూర్‌లోని మై హోమ్ విపిన వద్ద కేర్ సెంటర్. ప్రోత్సాహకరమైన,సురక్షితమైన వాతావరణాన్ని అందించడం, వారి భావోద్వేగ, మేధో ,శారీరక అభివృద్ధికి భరోసా ఇవ్వడం, 100 మంది పిల్లలకు బాల్యం నుంచి 15 సంవత్సరాల వయస్సు వరకు ప్రయోజనం చేకూర్చనున్నారు. నిర్మాణపు శబ్దాల మధ్య, మేరు అవేక్ష డే కేర్ సెంటర్ విభిన్న నేపథ్యాలు కలిగిన నేర్చుకునే పిల్లలకు స్వాగతం పలుకుతూ వారిని తీర్చిదిద్దేందుకు పనిచేస్తుంది. ఉత్తరప్రదేశ్, బీహార్, ఒడిశాలోని గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులు ఎదుర్కొంటున్న సవాళ్లు ఉన్నప్పటికీ, వారితో కలలు ,ఆకాంక్షలను కలిగి ఉంటారు. మేరు అవేక్ష, సమగ్ర పాఠ్యాంశాలు, ఆకర్షణీయమైన కార్యకలాపాలు, అనేక బొమ్మలతో కూడినది, ఇది కేవలం డేకేర్ సెంటర్ కంటే ఎక్కువ. నాణ్యమైన విద్య.. ఇది పిల్లలను అన్వేషించడానికి, నేర్చుకోవడానికి ఎదగడానికి ప్రోత్సహించే కేంద్రం. పరిశుభ్రత, మర్యాద శిక్షణ కూడా ముఖ్యాంశాలు, విద్యావిషయక పరిజ్ఞానంతో పాటు పిల్లలు అవసరమైన జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసేలా నిర్ధారిస్తుంది. ప్రతి పిల్లల ప్రయాణం ప్రత్యేకంగా ఉంటుంది. మేము కార్మిక దినోత్సవాన్ని స్మరించుకుంటున్నప్పుడు, వారి పిల్లలు సురక్షితమైన ,పెంపొందించే వాతావరణంలో ఉన్నారని తెలుసుకుని, అలసిపోయిన వాళ్ళు పని చేయడానికి వెళ్ళే ప్రపంచాన్ని సృష్టించేలా చేశాయి.

## పద్మారావు గౌడ్ గెలుపు తథ్యం : ముచ్చకుర్తి ప్రభాకర్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ గెలుపు తథ్యమని బీఆర్ఎస్ సీనియర్ నేత ముచ్చకుర్తి ప్రభాకర్( ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ మీడియా ఇన్‌ఛార్జ్) ధీమా వ్యక్తం చేసారు.ముషీరాబాద్‌లో అన్ని డివిజన్లలో బీఆర్ఎస్ ప్రచార హోరు సాగుతుందని, ఎక్కడికెళ్ళినా ప్రజలు బీఆర్ఎస్‌కే తమ ఓటు అని పేర్కొంటున్నారని తెలిపారు. మచ్చలేని నేత, తెలంగాణ ఉద్యమనేత పద్మారావు ను గెలిపించుకుంటామని ప్రజలు తమ స్పందన తెలుపుతున్నారని ముచ్చకుర్తి ప్రభాకర్ పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఇటీవల రాష్ట్రమంతా ఉన్న వేవ్‌ను తట్టుకుని నగరంలో బీఆర్ఎస్ అన్ని నియోజకవర్గాల్లో విజయకేతనం ఎగురవేసిందన్నారు.బీజేపీ విద్వేషరాజకీయాలను, విశ్వశనీయత లేని కాంగ్రెస్‌ను ఎవ్వరూ నమ్మరని అన్నారు. మాస్‌నేత, ప్రజల మనిషి టి.పద్మారావు గెలుపు తథ్యమని, సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గంల బీఆర్ఎస్ విజయాన్ని నమోదు చేసుకోవడంలో సందేహం లేదని, పద్మారావు గెలుపు పక్కా అని ముచ్చకుర్తి ప్రభాకర్ మీడియా ఇన్‌ఛార్జ్ తెలిపారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువనేత ముఠాజయసింహా మార్గదర్శకత్వంలో అన్ని డివిజన్లలో బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరం చేసిందని, మజ్లీస్ కూడా బీఆర్ఎస్ వెంట ఉన్నారని ,బూతుస్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకుని గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రచారంలో ముందుకు పోతుందని అన్నారు.

# 5న ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఈనెల 5వ తేదీ ఆదివారం పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని ఆర్యవైశ్య ఆహ్వాన సంఘం, నరసరావుపేట వారు హైదరాబాదులో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నాడు తెలిపిన ప్రకటనలో నరసరావుపేట జమీందార్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న ఈ సమ్మేళనానికి విశిష్ట అతిథిగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్, ముఖ్య అతిథులుగా శిద్దా రాఘవరావు, ఎస్ శివరామ సుబ్రహ్మణ్యం గుబ్బ చంద్రశేఖర రావు, సభాధ్యక్షులుగా వుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్ ఇతర పెద్దలు విచ్చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి విజయవాడ వారిచే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి టెంపుల్ సెట్టింగులో అమ్మవారి పూజా కార్యక్రమం ఉంటుంది అని అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, గేమ్ షోలు, తదితర కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. ఉదయం 10 గంటల నుండి 11 గంటలలోపు వచ్చిన మహిళలకు గిఫ్ట్ కూపన్ ఇవ్వబడునని, మధ్యాహ్నం ఒంటిగంటకు విందు భోజనం కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు తమ బంధుమిత్రులతో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# అబద్ధాల కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

## ఎంపీ అభ్యర్థి సతీమణి కాసాని చంద్రకళతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ఇంటింటి ప్రచారం





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటుతోనే బుద్ధి చెబుతారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ, పద్మజ నగర్, రాజేంద్ర రెడ్డి నగర్, సురక్ష ఎనక్లేవ్, శుభోదయ కాలనీ, డిఫెన్స్ కాలనీ, విద్యానగర్ కాలనీలలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, ఎంపీ కాసాని జ్ఞానేశ్వర్ సతీమణి కాసాని చంద్రకళ, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలుచేస్తామని మాటిచ్చి ఇంతవరకూ అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయామంటూ ప్రజలు బాధప డుతు న్నారని తెలిపారు. ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందేనని విమర్శించారు. అన్ని వర్గాలకు కొండంత అండ కేసీఆరే అన్న జగదీష్ రెడ్డి, బీఆర్ఎస్ పాలనకు ప్రస్తుత ప్రభుత్వ పాలనను ప్రజలే బేరీజు వేసుకోవాలని సూచించారు. కాసాని జ్ఞానేశ్వర్ విజయం ఖాయమన్నారు. మన మన పిల్లల భవిష్యత్తు కోసం మే13న కారు గుర్తుకు ఓటు వేసి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రండి.. కదలిరండి.. కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేద్దాం

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : రండి.. కదలిరండి.. అందరం కలిసి కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు శుక్రవారం 125 – గాజుల రామారం డివిజన్ యండమూరి ఎన్క్లేవ్ నందు శుక్రవారం డివిజన్ అధ్యక్షులు విజయ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన కేటీఆర్ రోడ్ షో సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు మద్దతుగా కేటీఆర్ నిర్వహించనున్న రోడ్ షో కు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా నాయకులు పని చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానందని యండమూడి ఎంక్లేవ్ వెల్ఫేర్ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, అడ్వకేట్ కమలాకర్, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి, నవాబ్, ఇబ్రహీం, తారా సింగ్, తెలంగాణ సాయి, ఆంజనేయులు, మూసా ఖాన్, కర్ణకర్, గౌస్, నయీం, మక్సుద్, దూలప్ప, మహిళా నాయకురాలు మామి, సుజాత, దుర్గా, రాధా భాయ్, ఊర్మిళ, కుర్షీదాభా తదితరులు పాల్గొన్నారు.

# వార్డ్ 1లో బీఆర్ఎస్ ప్రచారం

## మాజీ బోర్డు సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డితో కలిసి నివేదిత సాయన్న



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 1వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారానికి జనం నుంచి విశేష స్పందన లభించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్ననే గెలిపించుకుంటామని జనమంతా స్పష్టం చేశారు. ఈ మేరకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ప్రచారం నిర్వహించారు. 1వ వార్డు పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో ప్రచారం చేశారు. ఈ క్యాంపెయిన్ కు జనం భారీగా తరలివచ్చారు. సాయన్న కుటుంబానికే తమ మద్దతు ఉంటుందని నినదించారు.

# నరేంద్ర మోడీ మహిళల పక్షపాతి

- చేవెళ్ల బిజెపి అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ
- చిన్నమనేని స్రవంతి విస్తృత ప్రచారం



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలుపును కాంక్షిస్తూ రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి ఆధ్వర్యంలో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ తదితర డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విస్తృఎతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ఓట్లు అడుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నేపథ్యం గల కొండా విశ్వేశ్వర్ రెడ్డి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో 400కు పైగా సీట్లు గెలుపొంది నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోనే మహిళా బిల్లు ఆమోదం పొందిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం లక్షలాది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. కరోనా కష్టకాలంలో ఉచితంగా వ్యాక్సిన్లు వేయించి నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదలకు అందజేసింది అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం, టాయిలెట్ల నిర్మాణం లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టి రాష్ట్ర అభివృఎద్ధిలో భాగస్వాములయ్యారని అన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్..మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం చర్లపల్లి డివిజన్ పలు కాలని లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహేష్ గౌడ్ , డివిజన్ అధ్యక్షులు గిరి బాబు ప్రధాన కార్యదర్శి సార అనిల్ కుమార్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కాగడాల ప్రదర్శన



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :దేశంలో రాష్ట్రంలో బిజెపి అస్థిరత వాతావరణం సృష్టించేందుకు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇవ్వడాని నిరసిస్తూ మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా శుక్రవారం ఎల్బీనగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కాగడాల ప్రదర్శనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ , రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి , టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి ,రామ్ మోహన్ గౌడ్, నల్ల రఘుమా రెడ్డి, గోపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# వేసవిలో గర్భిణులు జాగ్రత్తగా ఉండాలి : అపోలో డాక్టర్ మహితా రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : వేసవి కాలంలో గర్భిణులు జాగ్రత్తగా ఉండాలని అపోలో క్రెడిల్ చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్) సీనియర్ కన్సల్టెంట్ ప్రసూతి గైనకాలజీ డాక్టర్ ఏ మహితా రెడ్డి తెలిపారు. ఎండల తీవ్రతను దృాఎష్టిలో పెట్టుకొని శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వేసవి కాలం ఆనందకరమైన కార్యకలాపాలతో నిండి ఉంటుందన్నారు. కానీ గర్భిణులకు ఇది చాలా ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నుంచి రక్షించుకోవడానికి చురుకైన చర్యలు తీసుకోవాలన్నారు.

గర్భంతో ఉన్నప్పుడు శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందన్నారు. అందుకే పనిలో ఉన్నా, బయటికి వెళ్లినా వాటర్ బాటిల్ పక్కన ఉంచుకోవాలన్నారు. ఎందుకంటే, హైడ్రేటెడ్ గా ఉండటానికి ప్రతి రోజూ పది నుంచి పన్నెండు గ్లాసుల నీరు తాగాలన్నారు. కొబ్బరి నీరు, క్యారెట్, దోసకాయలు, బీట్‌రూట్ తాజా పండ్లు, కూరగాయల రసాలు తాగడం ఉత్తమ మార్గం అన్నారు. డీహైడ్రేషన్ నివారించడానికి సోడాకు దూరంగా ఉండాలన్నారు. కాఫీ, టీ వంటి కెఫిన్ పానీయాలను తగ్గించాలన్నారు. మూత్రం రంగు లేత పసువు లేదా క్లియర్గా ఉంటే హైడ్రేటెడ్ గా ఉన్నట్టు అన్నారు.

వదులుగా ఉండే దుస్తులు ధరించాలన్నారు. పత్తి, నారతో చేసిన వస్త్రాలు తగినంత వెంటిలేషన్‌ను అందిస్తాయని తెలిపారు. లేత రంగు దుస్తులు ప్రశాంతంగా, సౌకర్యవంతంగా ఉంటాయన్నారు. మెడకు చుట్టుకునే కండువాలు, ఫ్యాషన్ ఉపకరణాలు వేడి నుంచి రక్షణగా పని చేస్తాయని తెలిపారు. వేడి, తేమ వావుకు దారితీయవచ్చన్నారు. ఉంగరాలు తదితర ఆభరణాలు తీసేయడం ఉత్తమమన్నారు. ఒత్తిడి నుంచి ఉపశమనానికి యోగా, ధ్యానం లేదా టాక్ థెరపీ వంటి పద్ధతులు పాటించాలన్నారు.

నడక, ఈత అనేది గర్భధారణలో సమర్థవంతమైన వ్యాయామ రూపాలు అన్నారు. కానీ అధిక శారీరక శ్రమ ఒత్తిడికి గురి చేస్తుందన్నారు. సరైన సమయంలో అనగా ఉదయం, సాయంత్రం వేళల్లో వ్యాయామం చేయాలన్నారు. తక్కువ ఇంపాక్ట్ కలిగిన ఏరోబిక్స్ తరగతులు కూడా మంచి ఎంపిక అవుతుందన్నారు. వ్యాయామం ఆహ్లాదకరంగా, సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోవాలన్నారు.

గర్భిణులు తాజా కూరగాయలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల హైడ్రేటెడ్, ఎనర్జిటిక్‌గా ఉంచడంలో సహాయపడుతుందని తెలిపారు. ఐరన్, కాల్షియం, విటమిన్ సీ తదితర సూక్ష్మపోషకాలు అధికంగా ఉండే ఆహారాలు ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. వీలైనంత వరకు స్పైసీ, సాల్ట్, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలన్నారు. పుచ్చకాయ వంటి తాజా పండ్లు, దోసకాయ వంటి కూరగాయలు గర్భధారణ సమయంలో ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. నారింజ, సీతాఫలాలు, పుచ్చకాయ వంటి పండ్లు విటమిన్లు, ఖనిజాలను అందిస్తాయని తెలిపారు. వేసవిలో చిరుతిండికి కూరగాయలలో టమోటాలు, బెల్ పెప్పర్స్, ఆకు కూరలు ఉన్నాయన్నారు. అదనపు పోషకాహారం కోసం వీటిని సలాడ్‌లు, స్మూతీస్‌లో చేర్చుకోవచ్చన్నారు. అల్పాహారం హైడ్రేటెడ్‌గా ఉండటానికి సహాయపడుతుందని తెలిపారు.

వేడి నుంచి రక్షణకు లోపల ఉండాలన్నారు. బయట ఉండే సమయాన్ని తగ్గించాలన్నారు. ఎయిర్ కండిషన్ ఉన్న ప్రదేశాలలో విరామం తీసుకోవడం ద్వారా అలసట, వేడి స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించవచ్చన్నారు. వీలైనప్పుడల్లా పాదాలను పైకి లేపాలన్నారు. ముఖ్యంగా కూర్చున్నప్పుడు, పడుకున్నప్పుడు ఇలా చేస్తే పాదాల వావు తగ్గుతుందన్నారు. కాళ్లను సాగదీయడానికి, నడవడానికి తరచూ విరామం తీసుకోవాలన్నారు. గర్భధారణ సమయంలో సౌకర్యవంతమైన పాదరక్షలు వాడాలన్నారు. అన్ని రుతువులు ముఖ్యమైనవన్నారు. కానీ వేసవి కాలం చాలా ముఖ్యమైనదన్నారు. ఎందుకంటే, వేడి వల్ల వావు, అసౌకర్యం పెరిగే ప్రమాదం ఉందన్నారు. జారి పడటం, గాయాల నుంచి రక్షణకు హైహీల్స్ మానుకోవాలని తెలిపారు. యూవీ రేడియేషన్ హానికరమైన ప్రభావాల నుంచి రక్షణకు తల్లి, బిడ్డకు సన్‌స్క్రీన్‌ను అప్లై చేయడం చాలా అవసరమన్నారు.





Dr. Mahita Reddy A
Sr. Consultant Obstetrics & Gynaecology
Apollo Cradle & Children's Hospital,
Jubilee Hills, Hyderabad.

సన్‌స్క్రీన్ సన్‌బర్న్‌లు, చర్మ క్యాన్సర్, ప్రారంభ వృద్ధాప్యాన్ని నివారించడంలో సహాయపడుతుందని తెలిపారు. అధిక సూర్య రశ్మి కారణంగా పుట్టుకతో వచ్చే వైకల్యాల అవకాశాన్ని తగ్గిస్తుందన్నారు. గర్భ ధారణ కోసం సన్‌స్క్రీన్‌ను ఎంచుకున్నప్పుడు, అది యూవీఏ, యూవీబీ కిరణాలకు వ్యతిరేకంగా విస్తృాఎత స్పెక్ట్రమ్ రక్షణను అందిస్తుందని నిర్ధారించుకోవాలన్నారు. ప్రతి రెండు గంటలకు లేదా ఈత కొట్టిన తర్వాత లేదా ఎక్కువగా చెమట పట్టిన తర్వాత మళ్లీ అప్లై చేయాలన్నారు. ఎస్పీఎఫ్ 30 కంటే ఎక్కువ రక్షణను అందిస్తుందన్నారు. ప్రమాద సంకేతాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. కెఫీన్, ఆల్కహాల్, సిర్కాడియన్ రిథమ్‌కు అంతరాయం కలిగిస్తుందన్నారు. దీనివల్ల నిద్రకు భంగం కలుగుతుందన్నారు. మధ్యాహ్న భోజన సమయంలో నిద్రపోవడం ప్రయోజనకరం అవుతుందన్నారు. కాళ్ల వావు, విపరీతమైన అలసట, తలతిరగడం, వాంతులు, వదులుగా ఉండే కదలికలు, అధిక చెమట, మలబద్ధకం తదితర లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. గర్భిణులు వేసవి నెలలలో ఆరుబయట బాగా ఆనందించవచ్చన్నారు. కానీ సురక్షితమైన, ఆరోగ్యకరమైన గర్భధారణకు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమన్నారు. వేసవి నెలల్లో చల్లగా, సౌకర్యవంతంగా ఉండటానికి అనేక వ్యూహాలు ఉన్నాయన్నారు. తగినంత నీరు తాగడం, చర్మాన్ని సంరక్షించుకోవడానికి సౌకర్యవంతమైన దుస్తులు, తగిన పాదరక్షలు ఎంచుకోవాలన్నారు. ఈ ప్రెగ్నెన్సీ చిట్కాలను అనుసరించడం ద్వారా వేసవిలో అన్ని ఆనందాలను ఆస్వాదించవచ్చని తెలిపారు. ఇవి పెరుగుతున్న శిశువు ఆరోగ్యం, భద్రతకు భరోసా ఇస్తాయని తెలిపారు.

# ప్లాటినం ఆభరణాలతో అక్షయ తృతీయ జరుపుకోండి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : హిందూ సంస్కృాఎతిలో అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ 'అక్షయ తృాఎతీయ'.. ఈ పవిత్రమైన రోజున బంగారాన్ని కొని తేవడాన్ని అదృాఎష్టంగా భావిస్తారు. అందుకే అక్షయ తృాఎతీయ వచ్చిందంటే బంగారం దుకాణాలు కళకళలాడుతూ ఉంటాయి. ఈ సంవత్సరం ఈ పండుగ మే 10, 2024న పడింది. ప్లాటినం ఆభరణాలతో 'అక్షయ తృాఎతీయ' ను జరుపుకోవడం అంటే అదృాఎష్టాన్ని తెచ్చుకోవడమే. ప్లాటినం ఆభరణాలు 95 శాతం స్వచ్ఛతతో ఈ సందర్భం తాలుకా స్ఫూర్తిని సంపూర్ణంగా ప్రతిబింబిస్తాయి. అరుదైన, స్వచ్ఛమైన లోహాలలో ఇది ఒకటి. ప్లాటినం సహజంగా తెల్లగా ఉంటుంది. శుభ కార్యాలకు తగిన ఎంపికగా భావిస్తారు. స్వచ్ఛత కారణంగా ప్లాటినం ఆభరణాలను ప్రత్యేకంగా ఇష్టపడతారు.



ప్లాటినం ఆభరణాలతో అక్షయ తృాఎతీయను స్మరించుకోవాలని చూస్తున్న వినియోగదారులకు విభిన్న శ్రేణి ఆభరణాలు కలవు. మహిళల కోసం 'ప్లాటినం ఎవారా', పురుషుల కోసం 'మెన్ ఆఫ్ ప్లాటినం' ఆభరణాలు ఉన్నాయి. జంటల కోసం ప్లాటినం లవ్ బ్యాండ్‌లు కలవు. పవిత్ర చిహ్నాలను కోరుకునే వారి కోసం ప్లాటినమ్‌లో దేవతా లాకెట్టులు కూడా ఉన్నాయి. వినియోగదారులు అక్షయ తృాఎతీయ వేడుకలను విలువైన ప్లాటినం ఆభరణాలతో ఎలివేట్ చేసుకోవచ్చు. ప్లాటినం ఆభరణాలు సంప్రదాయ, ఆధునికతను మిళితం చేయడంతో తరతరాలుగా శాశ్వతమైన శ్రేయస్సు, అందానికి ప్రతీకగా నిలిచాయి. ప్రతి దానిపై ఉన్న 'పీటీ 950' స్వచ్ఛతను సూచిస్తుంది. ఇది అక్షయ తృాఎతీయ వేడుకలకు తగిన ఎంపిక అవుతుంది. ఈ సందర్భంగా పీజీఐ ఇండియా ఎండీ వైశాలి బెనర్జీ మాట్లాడుతూ ప్లాటినం ఆభరణాలు వినియోగదారులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ప్లాటినం ముఖ్యమైన మైలురాళ్ళు, ప్రత్యేక సందర్భాలు, పండుగలను జరుపుకోవడానికి ఎంపిక చేసుకునే విధంగా మారిందన్నారు. ముఖ్యంగా స్వచ్ఛత, మన్నికతో ముడిపడి ఉందన్నారు. ఇది 'నిజమైన తెలుపు'కు నిదర్శనమన్నారు. క్లాసిక్ డిజైన్‌లు, వినూత్న క్రియేషన్‌లు అక్షయ తృాఎతీయకు సరిగ్గా సరిపోతాయన్నారు. ఇది అరుదైన, విలువైన, ప్రామాణికమైన వాటన్నింటినీ సూచిస్తుందన్నారు. అందరికి సంతోషకరమైన, ఉత్సాహభరితమైన అక్షయ తృాఎతీయ కోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు.



# చేవెళ్ల నియోజకవర్గంలో బీజేపీలోకి భారీ చేరికలు





హైదరాబాద్, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల వేళ చేవెళ్ల నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జోరు కొనసాగుతోంది. ప్రతీ రోజూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి వందలాది మంది నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరుతున్నారు. తాజాగా చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్ పల్లి, భుల్కాపురం గ్రామాలకు చెందిన వంద మంది భారతీయ జనతా పార్టీలో చేరారు. ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, దయాకర్ రెడ్డిల నాయకత్వంలో పార్టీలో చేరిన వీరికి బీజేపీ చెవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాషాయ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్ర భాగన నిలపడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమన్నారు చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. దేశాభివృాఎద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ మాత్రమేన్నారు. దేశాన్ని ఆర్థిక పథంలో నడుపుతున్న మోదీని మరోసారి ప్రధానిని చేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. తొలిసారి ఓటుహక్కును వినియోగించుకోబోతున్న యువతీ, యువకులు తమ అమూల్యమైన ఓటును దేశానికి గర్వకారణంగా నిలుస్తున్న నరేంద్ర మోదీకి మాత్రమే వేయాలని కోరారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఈ సారి భారతీయ జనతా పార్టీ జెండా ఎగురబోతోందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందన్నారు. గతంలో ఆయన బీఆర్ఎస్ లో ఉండి కాంగ్రెస్ కార్యకర్తలను వేధించారని ఇప్పుడు వారంతా రంజిత్ రెడ్డికి వ్యతిరేకంగా తిరగబడుతున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చేవెళ్లి కన్వీనర్ కేఎస్ రత్నం, పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచంలో దేశాన్ని అగ్ర భాగాన నిలపడమే మోదీ లక్ష్యం : కొండా



హైదరాబాద్, మేజర్ న్యూస్ : 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్ర భాగన నిలపడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమన్నారు చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ డివిజన్ లోని లక్ష్మీనగర్ పార్క్ లో మార్నింగ్ వాకర్స్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశాభివృాఎద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ మాత్రమేన్నారు. దేశాన్ని ఆర్థిక పథంలో నడుపుతున్న మోదీని మరోసారి ప్రధానిని చేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. తొలిసారి ఓటుహక్కును వినియోగించుకోబోతున్న యువతీ, యువకులు తమ అమూల్యమైన ఓటును దేశానికి గర్వకారణంగా నిలుస్తున్న నరేంద్ర మోదీకి మాత్రమే వేయాలని కోరారు.

రంజిత్ రెడ్డి కుట్రలు ఎదుర్కొంటా..

తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి కుట్రలు మొదలుపెట్టారని ఆరోపించారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేరు గల నలుగురు అభ్యర్థులను నిలబెట్టి ప్రజలను అయోమయానికి గురి చేసే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. రంజిత్ రెడ్డి ఎంత ప్రయత్నించినా తన విజయాన్ని అడ్డుకోలేరని కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. మార్నింగ్ వాక్ లో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణ ఐ.ఎన్.టి.యు.సితోనే సాధ్యం

**- కార్మికవర్గమంతా కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలి - కాంగ్రెస్ పాలనా ఉంటేనే కార్మికుల జీవనోపాధికి భద్రత**

**- ఘనంగా ఐ ఎన్ టి యు సి 77వ వ్యవస్థాపక దినోత్సవాలు - ముఖ్యఅతిథి ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణ మూర్తి హాజరు**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :దేశంలో కార్మికుల హక్కులను పరిరక్షించడంలో ఐ.ఎన్.టి.యు.సి యే నేటికీ కీలక పాత్ర పోషిస్తుందని ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు అంబటి కృాఎష్ణ మూర్తి తెలిపారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం కేంద్రంలోని కాంగ్రెస్ పాలనలో కార్మిక చట్టాలు, కనీస వేతనాలు, సామాజిక భద్రత మరియు కార్మికుల భద్రత, పారిశ్రామిక వివాదాల చట్టం, కార్మిక సంఘాల చట్టం మరియు కనీస వేతనాల చట్టం వంటి కార్మికుల రక్షణకు సంబంధించిన చట్టాలను రూపొందించడంలో ఐ.ఎన్.టి.యు.సి కీలక పాత్ర పోషించిందని అయన గుర్తు చేసారు. కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ హయాంలో అనేక పోరాటాలు చేసి కార్మికుల సంక్షేమం కోసం 44 కార్మిక చట్టాలను తీసుకవచ్చి ఐ.ఎన్.టి.యు.సి అమలు చేయించిందని, 2014 ఏర్పడ్డ నిరంకుశ మోదీ ప్రభుత్వం ఈ 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్ లను తీసుకవచ్చి కార్మికుల హక్కులను, సంక్షేమాన్ని ఫుర్తిగా హరించివేసిందని అయన మండిపడ్డారు. బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో శుక్రవారం ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఐ.ఎన్.టి.యు.సి 77 వ వ్యవస్థాపక దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వ్యవస్థాపక ఉత్సవాల సభకు ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడా ఐలయ్య గౌడ్ స్వాగతం పలుకగా అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. అంబటి కృాఎష్ణ మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... నేడు మోదీ ప్రభుత్వ పాలనలో శ్రామికవర్గంపై ప్రమాదకరమైన దాడులు జరుగుతున్నాయని వాపోయారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, ఉద్యోగులందరినీ ఐక్యం చేసేందుకు, అవగాహన కల్పించేందుకు ఇలాంటి వేదికలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేసారు. పెరిగిన పని భారానికి వ్యతిరేకంగా,మెరుగైన వేతనాలు, పని పరిస్థితుల కోసం,సామాజిక భద్రత, మరియు ట్రేడ్ యూనియన్ హక్కుల కోసం రానున్న కాలంలో పోరాటాలు తీవ్రతరం చేయాలనీ పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమంలో లోతుగా పాతుకుపోయిన ఐ.ఎన్.టి.యు.సి దేశంలోని శ్రామిక వర్గ ఆకాంక్షలను సాకారం చేసేందుకు అంకితమైన సంస్థ అని పేర్కొన్నారు. ఐ.ఎన్.టి.యు.సి సూచనలు, సలహాలతో కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వాలు నవరత్న కంపెనీ లతోపాటు అనేక ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసి లక్షలాదిమందికి ఉద్యోగావకాశాలు కల్పించిందని, నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు హోల్ సేల్ గా అమ్ముకుంటూ ప్రజలకు ఉద్యోగావకాశాలు లేకుండా చేస్తుందని మండిపడ్డారు. రోజురోజుకు పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అధిక ధరలను అదుపు చేయకుండా ప్రధాని మోదీ మత విద్వేషాలు రెచ్చగొడుతూ లోక్ సభ ఎన్నికల్లో అడ్డగోలుగా గెలిచేందుకు దేశ యాత్ర చేస్తున్నాడని దుయ్యబట్టారు. కార్మిక, కర్షక, మహిళా, యువత, విద్యార్థి వ్యతరేక విధానాలకు పాల్పడుతున్న బీజేపీ ను ఈ లోక్ సభ ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని అయన కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిన కార్మిక చట్టాల పునరుద్ధరణ కోసం బలమైన ఉద్యమాలు నిర్వహించి తిరిగి కార్మిక హక్కులను సాధించుకోవాలని అంబటి కృాఎష్ణమూర్తి పిలువునిచ్చారు. కాంగ్రెస్ ను గెలిపించి కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ను ప్రధాని చేయడానికి కార్మికవర్గమంతా కృాఎషి చేయాలనీ అంబటి కృాఎష్ణ మూర్తి విజ్ఞప్తి చేసారు. గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల జీవితాలను మెరుగుపరిచేందుకు జరిగిన పోరాటాలలో ఐ.ఎన్.టి.యు.సి కీలక పాత్ర పోషించిందని గుర్తు చేసారు. ఐ.ఎన్.టి.యు.సి కష్టపడి సంపాదించిన కార్మిక చట్టాలు మోడీ ప్రభుత్వంలో కోల్పోయాయని ఆవేదన వ్యక్తం చేసారు. కార్మిక చట్టాలను క్రోడీకరించే పేరుతో కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మికుల హక్కులను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా మరియు కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని గుంజ శ్రీనివాస్ హెచ్చరించారు. గూడా ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ మోడీ నేతృాఎత్వంలోని పదేళ్ల బిజెపి ప్రభుత్వం కార్మికుల జీవనోపాధి మరియు పని పరిస్థితులపై కనికరంలేని దాడిని చేసిందని, కార్మికులు కష్టపడి సాధించుకున్న హక్కులను కాలరాసి, బడా కార్పొరేట్ల కు హద్దులేని దోపిడీని సులభతరం చేసేందుకు గత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాల వల్ల కేంద్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో శాశ్వత ఉపాధి గణనీయంగా తగ్గిపోయిందని అన్నారు. కార్పొరేట్ లకు ఊడిగం చేస్తూ దేశ ప్రజలకు ఉద్యోగ, ఉపాద అవకాశాలు లేకుండా చేస్తున్న బీజేపీ ను ఈ లోక్ సభ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి తరిమికొట్టాలని గూడా ఐలయ్య గౌడ్ పిలువునిచ్చారు. ఈ సభలో ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు సతీష్ బాబు వందన సమర్పణ చేయగా దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏ.వి. జేమ్స్, గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, ఐ.ఎన్.టి.యు.సి జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి నడిమిటి నాగ రాజు, నేతలు ఏ, రమేష్ యాదవ్, వి. అనిల్ రెడ్డి, జి. భాస్కర్, సి. గురు ప్రసాద్ రావు, ఏం. కృాఎష్ణ రెడ్డి మహిళా నాయకురాలు నాగమణి పాల్గొన్నారు.

# ఇండియామార్ట్ ఇంటర్‌మెష్ లిమిటెడ్ - నాలుగవ త్రైమాసికం ముగింపు



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇండియామార్ట్ ఇంటర్‌మెష్ లిమిటెడ్ (ఇండియామార్ట్ గా లేదా కంపెనీగాసూచించబడిన),మార్చి 31,2024 తో ముగిసే పూర్తి సంవత్సరం నాలుగవ త్రైమాసికం కోసం తమ ఆర్థిక ఫలితాలను శుక్రవారం ప్రకటించింది. ఈ సందర్భంగా ఈ సామర్థ్యంపై వ్యాఖ్యానిస్తూ,ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దినేష్ అగర్వాల్ ఇలా అన్నారు. ఆదాయం, డిఫర్డ్ రెవిన్యూ, లాభాలు నగదు ప్రవాహాల్లో స్థిరమైన వృాఎద్ధితో మేము ఆర్థిక సంవత్సరాన్ని ముగించాము .గొప్ప ఉత్పత్తి మరియు కస్టమర్ అనుభవాన్ని వారికి కేటాయించడం ద్వారా ఆన్‌లైన్ లో వృాఎద్ధి చెందడానికి మరిన్ని వ్యాపారాలను ఆరంభించడంపై మా దృాఎష్టి కేంద్రీకరించబడిందని తెలిపారు .కార్యకలాపాల నుండి శక్తివంతమైన నగదు ప్రవాహం మా విలువ ప్రతిపాదనను మరింత శక్తివంతం చేయడంలో నిరంతర పెట్టుబడుల నేపథ్యంలో,వ్యాపారాల మధ్య పెరుగుతున్న ఇంటర్‌నెట్ అనుసరణలో స్థిరమైన లాభదాయక మైన వృాఎద్ధిని మేము నమ్ముతున్నాం అన్నారు. ఎఫ్‌వై2024 వెర్సెస్ ఎఫ్‌వై2023 రూ.1,197 కోట్ల కార్యకలాపాలు నుండి మొత్తం ఆదాయం, వైఓవై వృాఎద్ధి 21%, ఈబీఐటీడీఏ లాభం 29%కి ప్రాతినిధ్యంవహించే రూ. 334 కోట్లకి స్వతంత్ర ఈబీఐటీడీఏ కార్యకలాపాలు నుండి ఉత్పన్నమైన మొత్తం నగదు రూ. 559 కోట్లు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రతి షేర్ కు రూ.20 ఆర్థిక డివిడెండ్ ను సిఫారసు చేశారు.క్యూ4 ఎఫ్‌వై2024 వెర్సెస్ క్యూ4 ఎఫ్‌వై2023 ఈరూ.315 కోట్ల కార్యకలాపాలు నుండి మొత్తం ఆదాయం, వైఓవై వృాఎద్ధి 17%, ఈబీఐటీడీఏ లాభం 30%కి ప్రాతినిధ్యంవహించే రూ. 90 కోట్లకి స్వతంత్ర ఈబీఐటీడీఏ కార్యకలాపాలు నుండి ఉత్పన్నమైన మొత్తం నగదు రూ. 260 కోట్లు.మొత్తం ఆర్థికపరైన ప్రధానాంశాలు (క్యూ4 ఎఫ్‌వై2024): ఇండియామార్ట్ కార్యకలాపాల ద్వారా మొత్తం ఆదాయాన్ని రూ. 315 కోట్లతో పోల్చినప్పుడు గత ఏడాది ఇదే త్రైమాసికం సమయంలో రూ. 269 కోట్లకు ఉంది, ఇది 17% వృాఎద్ధిని సూచిస్తోంది. దీనిలో ఇండియామార్ట్ స్వతంత్ర ఆదాయం రూ. 299 కోట్లు బిజీ ఇన్ఫోటెక్ ఆదాయం రూ. 14 కోట్లు ఉంది, ఇది వైఓవై ఆధారంగా వరుసగా 17%, 24% వృాఎద్ధిని నమోదు చేస్తోంది. కస్టమర్ నుండి కలక్షన్స్ 16% వృాఎద్ధి చెంది, త్రైమాసికానికి రూ. 484 కోట్లకు పెరిగాయి, ప్రాథమికంగా స్వతంత్ర కలక్షన్స్ రూ. 465 కోట్లు మరియు బిజీ ఇన్ఫోటెక్ కలక్షన్స్ రూ. 18 కోట్లు 16%, 24% వృాఎద్ధిని వరుసగా సూచిస్తున్నాయి. మార్చి 31, 2024న డిఫర్డ్ రెవిన్యూ రూ.1440కి పెరిగింది, ఇది 24% వైఓవై వృాఎద్ధిని సూచిస్తోంది. దీనిలో ప్రాథమికంగా ఇండియామార్ట్ స్టాండ్అలోన్ డిఫర్డ్ రెవిన్యూ రూ.1395 కోట్లు, బిజీ ఇన్ఫోటెక్ డిఫర్డ్ రెవిన్యూ రూ.43 కోట్లు ఉన్నాయి. వైఓవై ఆధారంగా వరుస గా 23%, 59% వృాఎద్ధిని నమోదు చేస్తున్నాయి.త్రైమాసికంలో మొత్తం లాభం రూ. 100 కోట్లు. ఇది 25% లాభాన్ని సూచిస్తోంది. త్రైమాసికం కోసం కార్యకలాపాల నుండి నగదు ప్రవాహం రూ. 260 కోట్లు. నగదు పెట్టుబడుల బ్యాలెన్స్ మార్చి 31, 2024 నాటికి రూ. 2,340 కోట్లుగా నిలిచింది. స్టాండ్అలోన్ ఫైనాన్షియల్ ప్రధానాంశాలు (క్యూ4 ఎఫ్‌వై2024): గత ఏడాది సమయంలో రూ. 256 కోట్లతో పోల్చినప్పుడు కార్యకలాపాల నుండి స్టాండ్అలోన్ ఆదాయం రూ.299 కోట్లకు పెరిగింది. ఇది 17% వృాఎద్ధిని సూచిస్తోంది. వృాఎద్ధి సప్లైయర్స్ కు చెల్లించడం నుండి పొందడంలో మెరుగుదల ద్వారా చెల్లింపు సప్లైయర్స్ సంఖ్యలో 6% పెరుగుదల ద్వారా ప్రాథమికంగా 10% ద్వారా ప్రోత్సహించబడింది. కస్టమర్ నుండి కలక్షన్స్ త్రైమాసికం కోసం రూ. 465 కోట్లకు మరియు డిఫర్డ్ రెవిన్యూ మార్చి 31, 2024 నాటికి రూ.1,395 కోట్లకు పెరిగి వైఓవై వృాఎద్ధి 23% సూచిస్తున్నాయి. త్రైమాసికం కోసం ఈ బిఐటిడిఏ రూ. 90 కోట్లుగా ఉండి లాభం 30% ని సూచిస్తోంది. త్రైమాసికానికి మొత్తం లాభం రూ. 92 కోట్లుగా ఉండి 27% లాభాన్ని సూచిస్తోంది. కార్యకలాపాల ప్రధానాంశాలు:(క్యూ 4 ఎఫ్‌వై 2024): ఇండియామార్ట్ క్యూ4 ఎఫ్‌వై24 లో 24 మిలియన్స్ విలక్షణమైన వ్యాపార సందేహాలను నమోదు చేసింది,ఇది 14% వైఓవై వృాఎద్ధిని సూచిస్తోంది. సప్లైయర్ స్టోర్ ఫ్రంట్ 7.9 మిలియన్ కు పెరిగింది,ఇది 5% వైఓవై యొక్క పెంపుదల చెల్లింపు సప్లైయర్స్ 214 వేలకు పెరిగారు,ఇది త్రైమాసికం సమయంలో 3 వేల సబ్‌స్క్రైబర్స్ యొక్క మొత్తం చేరికను సూచిస్తోంది.

# ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కరోల్ ఫుర్టాడో




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఈ ఏడాది మే 1 నుండి అమల్లోకి వచ్చేలా మూడు సంవత్సరాల పాటు బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కరోల్ ఫుర్టాడో నియమితులైనట్లు ప్రకటించింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ కరోల్ ఫుర్టాడో నియామకాన్ని ఆమోదించింది. బ్యాంక్ తదుపరి 8వ ఎ జి ఏం బ్యాంక్ తన వాటాదారుల ఆమోదాన్ని కోరుతుంది. ఫుర్టాడో బ్యాంక్ ప్రారంభం ఉన్నారు. చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్, హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ అండ్ సర్వీస్ క్వాలిటీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్స్ సిబిఓ తో సహా పలు కీలక పదవులను చేపట్టారు. ఏం ఎస్ ఫుర్టాడో ప్రముఖ వ్యాపారం, బ్యాంకింగ్ కార్యకలాపాలు, క్రెడిట్, అనుభవంతో వస్తుంది. ఉజ్జీవన్‌కు నిర్మించిన నాయకత్వ బృాఎందంలో ఆమె కీలక సభ్యురాలు. –ఏం ఎఫ్ ఐ నుండి స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌గా సంస్థ యొక్క పరివర్తనలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఉజ్జీవన్‌ను పని చేయడానికి ఒక గొప్ప ప్రదేశంగా గుర్తించడంలో కీలక పాత్ర పోషించారు. ఆమె గతంలో ఏ యెన్ జెడ్ బ్యాంక్ మస్కట్ సెంచూరియన్ బ్యాంక్ లిమిటెడ్‌తో కలిసి బాధ్యతలు నిర్వహించారు . 2009లో, కరోల్ ఆమె ప్రదర్శించిన వృాఎత్తిపరమైన నిబద్ధతకు గుర్తింపుగా ఉమెన్స్ వరల్డ్ బ్యాంకింగ్ ద్వారా ఫైనాన్షియల్ ఉమెన్స్ అసోసియేషన్ అవార్డును అందుకున్నారు. ఆమె మౌంట్ కార్మెల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, బెంగుళూరు నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, అహ్మదాబాద్, హార్వర్డ్ బిజినెస్ స్కూల్, బోస్టన్ నిర్వహిస్తున్న వ్యూహాత్మక నాయకత్వ కార్యక్రమాలలోపాలు పంచుకున్నారు

## వేతన సవరణలో నాలుగో తరగతి ఉద్యోగులకు న్యాయం చేయాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :వేతన సవరణలో నాలుగో తరగతి ఉద్యోగులకు న్యాయం చేయాలని తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం ప్రతినిధులు రాష్ట్ర వేతన సవరణ సంఘంకు విన్నవించింది. పెరిగిన ధరలు, జీవన వ్యయం దృాఎష్టిలో పెట్టుకుని నాలుగో తరగతి ఉద్యోగులకు కనీస వేతనం రూ.35 వేలు ఉండేటట్లు చూడాలని, 51 శాతం ఫిట్ మెంట్ ప్రకటించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ తదితరుల నేతృాఎత్వంలోని ప్రతినిధి బృాఎందం శుక్రవారం రాష్ట్ర వేతన సవరణ సంఘం చైర్మన్ ఎన్.శివశంకర్ ను కలిసి నాలుగో తరగతి ఉద్యోగుల ప్రతిపాదనలు అందచేశారు. అనంతరం గడ్డం జ్ఞానేశ్వర్, కొండూరు గంగాధర్ లు మాట్లాడుతూ పలు ప్రభుత్వ శాఖల్లో పార్ట్ టైం, డైలీ వేజెస్, ఎన్ఎంఆర్ లుగా 30 ఏళ్లుగా పని చేస్తున్నప్పటికీ తక్కువ వేతనం ఇస్తున్నారని, దీని దృాఎష్ట్యా కనీస వేతనం 35 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. 10 ఏళ్లుగా యూనిఫాం ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు 5 ఇంక్రిమెంట్లు ఇస్తున్నారని, వీటిని ఏడుకు పెంచాలని చెప్పారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కొంగర కలాన్ కు మారడం వల్ల కేవలం 15 శాతం హెచ్ఆర్ఏ ఇస్తున్నారని, కొత్త పీఆర్సీ లో 30 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలని కోరారు. అటవీ, సహకార, పంచాయతీరాజ్, నీటి పారుదల, జూపార్క్ లలో పని చేసే నాలుగో తరగతి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృాఎష్టికి తీసుకెళ్తామని వివరించారు. తమ ప్రతిపాదనల పట్ల పీఆర్సీ కమిటీ చైర్మన్ శివశంకర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ బిన్ హుస్సేన్, పి.రాజేందర్, కృాఎష్ణవేణి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌రెడ్డి గెలుపుకోసం బీజేపీ కార్నర్ మీటింగ్...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : గాంధీనగర్ డివిజన్‌లో బీజేపీ కార్నర్ మీటింగ్‌నిర్వహించింది. బీజేపీ కార్యకర్తలు, నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్ కుమార్ మాట్లాడుతూ సికింద్రాబాద్ లోక్‌సభనియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి గెలుపును ఎవ్వరూ ఆపలేరని పేర్కొన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో అన్ని డివిజన్లలో బీజేపీ కార్పొరేటర్లే ఉన్నారని, ముషీరాబాద్‌నుండి బీజేపీకి భారీ మెజారిటిని బీజేపీ సాధిస్తుందని,గాంధీనగర్ డివిజన్ ప్రజలు బీజేపీ వెంటే ఉన్నారని పావని వినయ్‌కుమార్ పేర్కొన్నారు.